# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 20, నవంబర్ 2024 | 16 పేజీలు




## ప్రభుత్వ పాఠశాలల్లో హరే కృష్ణ మూమెంట్ సంస్థ అల్పాహారం

**మంత్రి తుమ్మలను కలిసిన సంస్థ నిర్వాహకులు**

8వ పేజీలో...



# సేవ్ భద్రాద్రి.. నిధులు భద్రమేనా?

**నిధుల భద్రతపై ప్రశ్నించి 18 రోజులైనా స్పందన లేని వైనం**


భద్రాచలం, ప్రభాతవార్త : గోదావరి వరదల సమయంలో ముంపుకు గురై సర్వం కోల్పోయిన బాధితులకు మేమున్నామని ధైర్యం కల్పిస్తూ ఆదుకోవడానికి కొంతమంది ప్రముఖులు ముందుకొచ్చి ఒక సంస్థను స్థాపించారు. కానీ స్థాపించే సమయంలో చెప్పిన మాటలు ఆచరణలోకి వచ్చే సరికి పూర్తిగా మారిపోయాయి. ఈ నెల 2వ తారీఖున సేవ్ "షేవ్" భద్రాద్రి పేరుతో వార్త పత్రికలో కథనాలు ప్రచురించడం జరిగింది. ఇది జరిగి 18 రోజులు గడుస్తున్నా, ప్రజాసంఘాలు గళమెత్తి ప్రశ్నిస్తున్నా

2 లో..

- దాతలలో పెరుగుతున్న ఆందోళన
- విరాళాలు ఏమయ్యాయని ప్రశ్నిస్తున్న దాతలు ..?
- వరద బాధితులను ఆదుకోవడానికి విద్యార్థులు పడ్డ శ్రమ వృధాయేనా ?
- సేవ్ భద్రాద్రి ఎదుర్కోనున్న ఆందోళన సెగ




వార్త పత్రికలో ప్రచురితమైన కథనం..



ఖమ్మం బ్యూరో నవంబర్ 19, ప్రభాతవార్త

జనాభా దామాషా ప్రకారం బిసి లకు అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగానే ముందస్తుగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను చేపట్టిందని, బీసీ యాక్ట్ దిశగా ప్రతిపాదనలు వస్తున్నాయని, ఈ నెల ఆఖరిలోగా బహిరంగ విచారణ పూర్తిచేసి త్వరలో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నట్లు రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు. మంగళవారం బీసీ కమిషన్ చైర్మన్, బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు, ఉమ్మడి జిల్లాల కలెక్టర్ లు ముజమ్మిల్ ఖాన్, జితేశ్ వి. పాటిల్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఖమ్మం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో సామాజికంగా, విద్యాపరంగా వెనకబడిన తరగతుల స్థితిగతులపై బహిరంగ విచారణ కార్యక్రమం నిర్వహించిన అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు.

# జనాభా దామాషా ప్రకారం బీసీలకు అవకాశాలు కల్పించే దిశగా చర్యలు

- బిసి యాక్ట్ దిశగా ప్రతిపాదనలు
- ఈ నెలాఖరులోగా బహిరంగ విచారణ పూర్తి
- త్వరలో ప్రభుత్వానికి నివేదిక
- రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్

16 లో..

## పోలీసుల ఎదుట లొంగిపోయిన మహిళా మావోయిస్టు

8 వ పేజీలో...

# అపరిష్కృత సమస్యలకు పరిష్కారం

- అభివృద్ధి నిధుల మంజూరులో ప్రభుత్వంతో రాజీపడను
- త్వరలో విమానాశ్రయం కల సాకారం కాబోతోంది
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త: ఎన్నోయేండ్లుగునా అపరిష్కృతంగా వున్నా సమస్యలకు శాశ్వత పరిస్కారం చెప్పేవిధంగా అధికార యంత్రాంగాన్ని




2వ పేజీలో...




# జోరుగా.. గుట్కా దందా

- ఓ వైపు నిషేధం... మరో వైపు కల్తీ వ్యాపారం
- గుట్టుచప్పుడు కాకుండా రవాణా
- ప్రధాన కేంద్రాల్లో జోరుగా విక్రయాలు
- కల్తీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల వేడుకోలు

2 లో..

కొత్తగూడెం - ప్రభాతవార్త : ఆరోగ్యానికి హాని కలిగించే గుట్కా పాన్ మసాలాపై ప్రభుత్వం నిషేదం విధించినా అక్రమ మార్గంలో జిల్లాలు దాటి మరీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు జోరుగా రవాణా సాగుతోంది. అధికారుల కళ్లుగప్పి మరీ అక్రమార్కులు ధనార్జనే ధ్యేయంగా గుట్కా విక్రయాలకు తెరలేపారు.ఓ వైపు ప్రభుత్వం నిషేదం విధిస్తే.. మరో వైపు అక్రమార్కులు ధనార్జనే ధ్యేయంగా గుట్కాలను కల్తీ చేసి మరీ విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

# సేవ్ భద్రాద్రి ని"వి"ధులు భద్రమేనా ..?

**(మొదటి పేజీ తరువాయి..)**

కమిటీలోని సభ్యులు ఏ ఒక్కరూ నేటి వరకు సంస్థ ద్వారా సేకరించిన విరాళాలు సుమారు రూ.40లక్షలకు సంబందించిన వివరాలు ప్రకటించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుంది. సేవ్ భద్రాద్రి పేరుతో ప్రజల నుండి వరద బాధితుల సహాయం కోసం సేకరించిన నిధులకు ఎటువంటి ఆధారపూరితమైన లెక్కలు చూపించలేదని పత్రికముఖంగా ప్రకటించినా ప్రభుత్వ అధికారులు కానీ అధిక మొత్తంలో విరాళాలు ఇచ్చిన సంఘాలు కానీ ప్రశ్నించకపోవడం గమనార్హం. అసలు సేవ్ భద్రాద్రి నిధులు భద్రంగా ఉన్నాయా ..? లేక వేరే సొంత వ్యాపార కార్యకలాపాలకు తరలించారా అని అనుమానాలు దాతలలో రేకెత్తుతున్నాయి. అసలు సేవ్ భద్రాద్రి సంస్థ విధి విధానాలు ఏ విధంగా ఏర్పరిచారు ..? అసలు విధులు పారదర్శకంగా నిర్వహిస్తున్నారా ..? అనే అనుమానాలు మహిళా సంఘాల నుంచి వెల్లువెత్తుతున్నాయి.

**-విరాళాలు ఏమైయ్యాయని ప్రశ్నిస్తున్న అగ్రదాతలు ..?**

ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో గోదావరి వరదలు సంబవించి సర్వం కోల్పోతున్న బాధితులను ఆదుకోవడానికి ఒక సంస్థ ముందుకొచ్చిందని అట్టి సంస్థకు పూర్తి సహాయ సహాకారాలు అందించాలని అనేకమంది మానవత్వం కలిగిన దాతలు భారీ స్థాయిలో విరాళాలు ఇచ్చారు. అదేవిధంగా భద్రాచలంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ద్వారా భారీ స్థాయిలో నిధులు విరాళాలు ఇచ్చారు. అదేవిధంగా అనేక సంఘాల నుండి లక్షపైబడి విరాళాలు సమర్పించారు. అంతేకాకుండా పాఠశాల, కళాశాల విద్యార్థులు సైతం "విరాళాలు ఇవ్వండి ... వరదల బాధితులను ఆదుకోండి" అని నినాదాలు చేస్తూ ప్రతి షాపుకు, కార్యాలయాలకు, ఇంటింటికి తిరిగి విరాళాలు సేకరిస్తూ, వాటితో పాటు వారి కిట్టీ బ్యాంకు నగదును సైతం విరాళాలుగా ఇచ్చి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఇంతటి బృహత్కర కార్యంలో చిన్న, పెద్ద వ్యత్యాసం లేకుండా చివరకు ఆకు కూరలు అమ్ముకునే వారు కూడా తమకు తోచినంత నగదును విరాళంగా సమర్పించి భద్రాచలం వాసులకు దయాగుణం గల వారని నిరూపించుకున్నారు. కానీ సేవ్ భద్రాద్రి కమిటీ వారి వ్యక్తిగత నిర్ణయాలతో ఇట్టి సేకరించిన నిధులను సుమారు మూడు సంవత్సరాల కాలం గడుస్తున్నా .. అటు వరద బాధితులకు కానీ, ఇటు బ్యాంకు నందు జమ చేయకపోవడంతో దాతల యొక్క ఆశయం నీరు గార్చారని, ఇటువంటి వారిని చూసిన తరువాత ఇకపై ఎటువంటి విపత్కర పరిస్థితుల్లో సహకరించడానికి ముందుకు రారని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇటీవల విరాళాలను వసూలు చేసి పాఠశాల అధ్యాపకుల ద్వారా సేవ్ భద్రాద్రి సంస్థకు చేరవేసిన నిధులు ఏమయ్యాయని విద్యార్థులు, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులను ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. దేశవ్యాప్తంగా




వార్త పత్రికలో ప్రచురితమైన కథనం..

ఎక్కడ ఏ విపత్కర పరిస్థితి సంబవించినా చిన్ననాటి నుండే స్పందించే గుణం కలగాలని ఉపాధ్యాయుల కోరిక మేరకు విద్యార్థులు విరాళాలు సేకరించి వారి పాఠశాల ద్వారా నిధులను కమిటీకు చేరవేసే పద్ధతి ఎప్పటి నుంచో చూస్తూనే ఉన్నాం. కానీ సేవ్‌భద్రాద్రి సంస్థ అవలంభించిన విధానాల వలన రాబోయే కాలంలో భద్రాచలంలో ఏ ఒక్క విద్యార్థి విరాళాలు సేకరించే ఆలోచన చేయకపోవచ్చునని విద్యావేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-సేవ్ భద్రాద్రి ఎదుర్కోనున్న ఆందోళన సెగ**

సేవ్ భద్రాద్రి సంస్థ సేకరించిన విరాళాలు నేటికి ఆధారాలు చూపకపోవడంతోను, పత్రికాముఖంగా నిధులపై అనుమానాలు వ్యక్తం చేస్తూ కథనాలు ప్రచురించబడినా నేటి వరకు కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు స్పందించకపోవడంపై నిధులు ఉన్నాయా ..? దారి మళ్ళాయా ..? అసలు సేవ్ భద్రాద్రి సక్రమంగా విధులు నిర్వహిస్తుందా ..? అనే అనేక ఆరోపణలతో మహిళా సంఘాలు, దాతలు, భారీ స్థాయిలో విరాళాలు ఇచ్చిన సంఘాలు ఆందోళన చేపట్టనున్నట్లు సమాచారం. ఇప్పటికైనా అధ్యక్ష, కార్యదర్శులు సేకరించిన నిదులను బ్యాంకు ఖాతాలో జమ చేసి, సేకరించిన నిధులు ఇంతకాలం ఎక్కడ ఉన్నాయి ..? వాటిపై వచ్చే వడ్డీ ఏమైంది ..? అసలు ఏ పద్ధతిలో విరాళాలు సేకరించారు ..? ఎక్కడ నుంచి ఎంతెంత విరాళాలు వచ్చాయి ..? అనే అనేక సమాచారాలతో పత్రికా ముఖంగా వివరించాలని, లేనిపక్షంలో చట్టరీత్యా చర్యలు తీసుకోమని ఫిర్యాదులు చేయడానికి సైతం సిద్ధమని భద్రాద్రి మహిళా సంఘం అధ్యక్షురాలు నండూరి అనురాధ హెచ్చరించారు.

# జోరుగా గుట్కా దందా..

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ తతంగం మొత్తం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోనే జరుగుతోంది. అయితే ప్రధాన కేంద్రాలుగా కొత్తగూడెం పెద్దబజార్ మారుతోంది. మరీ ముఖ్యంగా ట్రేడర్స్ పేరుతో బోర్డులు ఏర్పాటు చేసుకున్న షాపుల్లో ఈ గుట్కా, పాన్ మసాలాల నిల్వలు క్వింటాళ్లకొద్ది ఉన్నట్లు తెలుస్తోంది. జోరుగా గుట్కా దందా జరుగుతున్నా కానీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. గుట్కా వ్యాపారులపై సదరు అధికారులు చర్యలు తీసుకుంటున్నా కానీ గుట్కా వ్యాపారం గుట్టుచప్పుడు కాకుండా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**- కొత్తగూడెం కేంద్రంగా గుట్కాల కల్తీ వ్యాపారం...**

గుట్కాలు తింటే ఆరోగ్యానికి హానీ కలుగుతుందని ప్రభుత్వం నిషేదిస్తే.. కొంత మంది అక్రమార్కులు ధనార్జనే ధ్యేయంగా ఆ గుట్కాలను కూడా కల్తీ చేసి అమ్ముకుంటున్నారు. చాలా మంది పురుషులు, యువకులు గుట్కాలు తినడం వల్ల మంచి కిక్ వస్తుందని భావించి ఎక్కువగా గుట్కాలు నములుతుంటారు. అయితే ఈ గుట్కాల్లో ఎక్కువగా పొగాకు, నికోటిన్ ఉంటుంది. ఇది ఆరోగ్యానికి హానికరం. అయినా కానీ ప్రజలు ఎక్కువగా తింటుంటారు. అయితే గుట్కాలో వాడే పొగాకు, నికోటిన్‌లతో పాటు కొందరు అక్రమార్కులు మరింత కిక్ ఇచ్చేందుకు వేరే ఏదో ఇతర పదార్థాలను కలిపి కల్తీ చేయడం వల్ల అవి ఇంకా కిక్ ఇస్తుండటంతో ప్రజలు మరీ ఎక్కువగా కొనుగోలు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ కల్తీకి ప్రధానంగా ఆ...(సిఫ్), బాల...(కృష్ణ)లు కొత్తగూడెం కేంద్రంగా కల్తీ చేసి ఎలాంటి కంపెనీ పేర్లు లేకుండా విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ధనార్జనే ధ్యేయంగా చూసుకుంటున్నారు కానీ ప్రజల ప్రాణాలకు మరింత హానీ కలుగుతుందని మాత్రం అక్రమార్కులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**- గుట్టుచప్పుడు కాకుండా రవాణా**

ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాటు గుట్కా పాన్ మసాలాపై నిషిద్ధం విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆరోగ్యానికి హాని కలిగించే పొగాకు, నికోటిన్ ఉండటంతో వాటిని నిషేదించినట్లు పేర్కొంది. అయితే గుట్కా, పాన్ మసాలా తయారు చేసి నిల్వ ఉంచినా, రవాణా చేసినా, విక్రయించినా కఠిన చర్యలకు ఆదేశించింది. అయినా కానీ ఎలాంటి భయం, బెరుకు లేకుండా దర్జాగా గుట్కా వ్యాపారం చేయడంతో పాటు ప్రధాన పట్టణాలకు కూడా రవాణా చేస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లాలోని కొత్తగూడెం, పాల్వంచ, మణుగూరు, ఇల్లెందు, భద్రాచలం ఇలా అన్ని ప్రాంతాలకు గుట్కాలు రవాణా జరుగుతున్నట్లు తెలుస్తోంది. కొత్తగూడెం కేంద్రంగా గుట్కాలు కల్తీ చేసి మరీ విక్రయిస్తున్నారు.

**- ప్రధాన కేంద్రాల్లో జోరుగా విక్రయాలు**

గుట్కా వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. ఎందుకంటే అధికారులకు తెలియకుండా గుట్కా వ్యాపారం జోరందుకుంది. దీనికి తోడు కల్తీ చేసి మరీ విక్రయించడంతో లాభాల పంటగా మారిందని చెప్పక తప్పడం లేదు. ఇల్లెందు నుంచి చోటే(లాల్), ఖమ్మం నుంచి స...(ందీప్), పాల్వంచ నుంచి చ(రణ్)...లు బయటి నుంచి గుట్కాలను తీసుకొచ్చి కొత్తగూడెం పెద్దబజార్, బూడిదగడ్డ కేంద్రంగా ట్రేడర్స్, మరొకరు, జనరల్ స్టోర్, మరో ట్రేడర్స్ వ్యాపారులకు స్టాక్ తెచ్చి ఇస్తున్నారు. ట్రేడర్లు, జనరల్ స్టోర్స్ నిర్వాహకులు తమ షాపుల్లో సరుకులు తీసుకనేందుకు వచ్చే కిరాణా షాపుల వారికి వీటిని అంటగడుతున్నారు. కిరాణా షాపులన్నింటికి వీరే డిస్ట్రిబ్యూట్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

**- కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల వేడుకోలు**

గుట్కా వ్యాపారం జోరందుకోవడంతో పాటు ఎలాంటి కంపెనీ పేరు లేని కల్తీ గుట్కాలను సైతం విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు గుట్కా , పాన్ మసాలాను నిషేదించాలని, ప్రధాన పట్టణాల్లోని ట్రేడర్స్, పెద్దపెద్ద షాపులతో పాటు అన్ని కిరాణా దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తే ఖచ్చితంగా గుట్కాలు దొరికే అవకాశం ఉందని, అసలు ఇందుకు వెన్నుదన్నుగా నిలుస్తూ ఈ అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కొత్తగూడెంలో గుట్కా వ్యాపారం సాగిస్తూ వ్యాపారులకు అండగా నిలుస్తున్న బాబాయ్.. గురించి వార్తా పత్రికలో మంగళవారం ప్రచురితమైన కథనంపై స్పెషల్ బ్రాంచి పోలీసులు ఆరా తీసినట్లు తెలుస్తోంది.

# అపరిష్కృత సమస్యలకు పరిష్కారం

**(మొదటి పేజీ తరువాయి..)**

అప్రమత్తం చేసి అందుకు కావలసిన నిధులను రాబడుతున్నామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని డిఎంఎఫ్ నిధులతో 2 వ వార్డులో రూ.70లక్షల వ్యయంతో నిర్మించనున్న ఎన్వవర్మెంట్ కేంద్రానికి, 24వ వార్డులో రూ.50లక్షలతో నిర్మించనున్న సిసి డ్రైన్ నిర్మాణానికి, 25వ వార్డులో రూ.30లక్షల వ్యయంతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మంగళవారం అయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిస్కారంకోసం కృషి చేస్తున్నామని, అభివృద్ధి పనులకు కావాల్సిన నిధులను ప్రభుత్వంతో కోట్లాది రాబడుతున్నామన్నారు. ఏ నియోజకవర్గంలోలేని విధంగా కొత్తగూడెం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. కొత్తగూడెం జిల్లా కేంద్రానికి విమానాశ్రయం సాధించాలనే కల త్వరలో సాకారం కాబోతోందని, విమానాశ్రయం ఏర్పాటుతో మహా నగరాలకు ధీటుగా కొత్తగూడెం పట్టణంతోపాటు నియోజకవర్గం సమగ్రంగా అభివృద్ధి సాదిస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల బలోపేతం, రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, త్రాగునీరు వంట కనీస మోలిక వసతుల కల్పనపై ప్రత్యేక ద్రుష్టి సారించినట్లు చెప్పారు. కొత్తగూడెం మున్సిపల్ వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను నాణ్యతగా, వేగవంతంగా చేపట్టాలని, అధికారులు, ప్రజలు అభివృద్ధి పనులపై ద్రుష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ, కమిషనర్ శేషాంజన్ స్వామి, ఇంచార్జి తహసీల్దార్, డీఈ రవికుమార్, కౌన్సిలర్లు వేల్పుల దామోదర్, సత్యభామ, సహేరా బేగం, బోయిన విజయ్ కుమార్, పి సత్యనారాయణాచారి, నాయకులు యూసుఫ్, మాచర్ల శ్రీనివాస్, అజీజ్, అబ్దుల్ రహమాన్, రోహిని నాథ్, బండారి రాములు, నేరెళ్ల రమేష్, కటుకూరి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కొండా దంపతులు

ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం ప్రజా పాలన విజయోత్సవ సభకు హన్మకొండకు విచ్చేసిన సందర్భంగా మంత్రివర్యులు కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు వారితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు సరదాగా కాసేపు ముచ్చటించుకున్నారు. వరంగల్ నగరానికి సంక్షేమ వరాలజల్లు కురిపించి ప్రత్యేకంగా మామునూరు ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు ఎంతో నిబద్ధతతో కృషి చేసినందుకు గాను కొండా మురళి సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అక్క (మంత్రి కొండా సురేఖ) పట్టు వదలకుండా ఎయిర్ పోర్ట్ ఏర్పాటు కోసం తపించినందు వల్లే తాను ఎయిర్ పోర్ట్ ఏర్పాటు కోసం మడమ తిప్పకుండా కృషి చేసి సాధించినట్లు సీఎం తెలిపారు. త్వరలో ఎయిర్ పోర్ట్ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో కొండా దంపతులకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట నగర మేయర్ గుండు సుధారాణి, సీఎం గౌరవ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్య నేతలు ఉన్నారు.

# వ్యవసాయ కూలీలతో వెళ్తున్న ఆటో బోల్తా

**పలువురు మహిళలకు తీవ్ర గాయాలు**
**చికిత్స కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**

చంద్రుగొండ ప్రభాతవార్త

వ్యవసాయ కూలీలతో వెళ్తున్న ఆటో ఎదురుగా వెళ్తున్న బైకును తప్పించబోయి బోల్తా కొట్టి పలువురికి గాయాలైన ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది... గ్రామస్తులు కూలీలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. దామరచర్ల గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు రవికంపాడు గ్రామంలో పత్తి తీసేందుకు మంగళవారం ఉదయం ఆటోలో వెళుతుండగా చంద్రుగొండ గ్రామ శివారులోని లంకల వాగు బ్రిడ్జి వద్ద ఎదురుగా వెళ్తున్న బైకు ఒక్కసారిగా బ్రేక్



వేయడంతో వెనకే వెళ్తున్న ఆటో ఒక్కసారిగా బైక్ కు తగలకుండా పక్కకు తప్పించబోయి రోడ్డు పక్కనే ఉన్న వరి పొలాల్లో ఆటో బోల్తా కొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న కూలీలు స్థానిక కృష్ణమ్మ, గోదా భవాని, స్థానిక చిన్న కృష్ణమ్మ, జడ పద్మ, చిన్నెం గోవర్ధన, అచ్చెన కృష్ణమ్మ, సిహెచ్ లావణ్య, ఆటో డ్రైవర్ కొండ్రు రాజేష్, లకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే



ప్రమాదం విషయం తెలుసుకున్న స్థానికులు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను హుటాహుటిన చంద్రుగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.


## సిపిఎం మండల మహాసభ జయప్రదం చేయండి

ములకలపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త:



మండలంలోని మాదారంలో నేడు అనగా బుధవారం జరిగే సిపిఎం పార్టీ 9వ మండల మహాసభను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ముదిగొంద రాంబాబు తెలిపారు. బుధవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ మాదారంలో జరిగే మహాసభకు మండల వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, రాష్ట్ర జిల్లా నాయకులు హాజరౌతారని వారి సమక్షంలో పార్టీ ఆధ్వర్యంలో చేపట్టబోయే పోరాటాలు, ఉద్యమాలు తదితర అంశాలపై సమీక్ష చేసుకొని భవిష్యత్ కాలంలో మండలంలోని పేదల పక్షాన చేపట్టే సమరశీల పోరాటాల రూపక ల్ప నపై చర్చించడం జరుగుతుందన్నారు. పలు పోరాటాలకు తీర్మానం చేయడం జరుగుతుందని అన్నారు. కావున మండలంలోని సిపిఎం నాయకులు, కార్యకర్తలు, హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## బీసీ కమిషన్ చైర్మన్ సభ్యులకు వినతిపత్రం



ముదిగొండ:నవంబర్ 19, ప్రభాతవార్త

స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు దాటిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం మొట్టమొదటి సారి బి.సి సమాజ సమస్యలను గుర్తించి, సమగ్ర కుల జనగణనకు ముందుకు వచ్చి తెలంగాణ ప్రభుత్వం కుల జనగణన జరిపి తద్వారా స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని చేసే ప్రయత్నాలకు బి.సి సమాజం పక్షాన బిచ్చాల అన్వేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి, ధన్యవాదాలు తెలుపుతూ బి.సి. కమీషన్ కు తన 30 అంశాల నివేదికను సమర్పించారు,.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర కుల గణన చేసిన తరువాత బీసీ లకి రాజకీయ , విద్య , ఉద్యోగ రిజర్వేషన్లు కల్పించాలి అని, క్రిమిలేయర్ విధానాన్ని తొలగించాలి అన్ని రిజర్వేషన్లు ఎత్తివేయాలి అని కమిషన్ ను కోరారు బీసీలకు న్యాయం చేసే క్రమంలో ఇదే ఆఖరి కమిషన్ కావాలి అని , ఈ కమిషన్ ద్వారా బీసీల న్యాయమైన కోరికలను ప్రభుత్వానికి తెలపాలి అని విన్నవించారు.

## తల్లాడలో ఘనంగా ఇందిరాగాంధి జయంతి వేడుకలు



తల్లాడ, నవంబర్ 19, ప్రభాతవార్త

సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయ్‌కుమార్ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన తల్లాడ రింగ్ రోడ్ సెంటర్‌లో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధి జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి, ఇందిరాగాంధి మొదటి మహిళా ప్రధానమంత్రిగా దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, రాయల రాము, కటికి కిరణ్, వేమిశెట్టి నాగన్న, మూకర ప్రసాద్, అయినాల నరసింహారావు, రాజు, శ్రీనివాసరెడ్డి, తాళ్ళ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొన్న టాటా ఏస్ వాహనం

తల్లాడ, నవంబర్ 19, ప్రభాతవార్త



కూలీలతో వెళుతున్న ఆటోను ఎదురుగా వస్తున్న టాటా ఏస్ వాహనం ఢీకొని ముగ్గురు కూలీలకు గాయాలు కాగా, 108లో ఖమ్మం తరలించారు. రామచంద్రాపురంకు చెందిన కూలీలు ఆటోలో అన్నారుగూడెం నుండి రామచంద్రాపురం వెళుతుండగా బిల్లుపాడు నుండి అన్నారుగూడెం వస్తున్న టాటా ఏస్ వాహనం ఢీకొనడంతో ప్రమాదం జరిగింది.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

కొత్తగూడెం క్రైం, నవంబర్ 19 - ప్రభాతవార్త:

తడకలపూడి రైల్వే స్టేషన్ రెండవ లూప్ లైన్ పక్కన యార్డులో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. ఏదో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుడై నోటిలో నుండి రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందినట్లు పైకి తెలుచున్నది. మృతుడు చుచుటకు యాచకుని వలె (బిక్షాటన చేయు వ్యక్తి) ఉన్నాడు. మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లేవు మృతుడి ఒంటిపై నిలువు, అడ్డం గీతల లుంగీ, తెలుపు ఎరుపు రంగు ఫుల్



హ్యాండ్ షర్ట్ ఉన్నది నడుము పై మొలతాడు యున్నది. ఏ ఇతర ఆధారములు లేవు. భద్రాచలం రోడ్డు స్టేషన్ మాస్టర్ ఫిర్యాదు మేరకు భద్రాచలం రోడ్డు జి ఆర్ పి ఎస్సై జై సురేష్, ఆర్ పి ఎఫ్ ఏఎస్ఐ నరసింహస్వామి కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుని వివరాలు ఎవరికైనా తెలిసినచో ఈ క్రింది ఫోన్ నెంబర్లకు తెలియచేయగలరు. 8712658600, 9989025481, 9701371472

# నేరాలు-దారుణాలు

## సంఘం శరణం గచ్ఛామి" నాటకాన్ని జయప్రదం చేయండి.

బోనకల్: ప్రభాతవార్త

అంబేద్కర్ జీవితాన్ని, పోరాటాన్ని నేటి తరానికి పరిచయం చేసే సంకల్పంతో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ ఎందరో పెద్దల సహాయ సహకారాలతో "సంఘం శరణం గచ్ఛామి" నాటకాన్ని ఈ నెల 20 న ఖమ్మంలోని భక్త కళా రామదాసు క్షేత్రంలో నిర్వహించినట్లు డిహెచ్ పి ఎస్ జిల్లా కన్వీనర్లు యామాల గోపాలరావు, యంగళ ఆనందరావులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కరోనా రెండు సంవత్సరాలు మినహాయిస్తే తెలుగు, హిందీ భాషలలో ఇప్పటికి 700 ప్రదర్శనలకు పైగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ, దేశవ్యాపితంగా ప్రదర్శనలు ఇచ్చిందని, ప్రజలు విశేషంగా ఆదరణ పొందిదని తెలిపారు. ఖమ్మం అంబేద్కర్ భావజాల ప్రచారకులు మరియు అనేకమంది పెద్దల ఆహ్వానం మేరకు ఈ నెల 20వ తేదీ నాడు మన ఖమ్మం పట్టణంలో నాటక ప్రదర్శన జరుగుతుంది. గత 6 సంవత్సరాల కాలంలో ప్రతి 2 రోజులకు ఒక ప్రదర్శన చొప్పున అంబేద్కర్ నాటక ప్రదర్శన జరగటం తెలుగు నాటకరంగ చరిత్రలో గొప్ప విషయమని పేర్కొన్నారు. అంబేద్కర్ వాదులు, యువజనులు, విద్యార్థులు, పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ భావజాల ప్రచారంలో భాగంగా నిర్వహిస్తున్న "సంఘం శరణం గచ్ఛామి" నాటక ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు.

## విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించాలి

టేకులపల్లి,ప్రభాతవార్త:



టేకులపల్లి మండలంలోని పాఠశాలల్లో విద్యార్థుల మౌలిక భాష, గణిత అభివృద్ధికి సంబంధించిన సామర్థ్యాలను పెంపొందించి, డిసెంబర్ 4న జరిగే ఎన్ఏఎస్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ నాగరాజశేఖర్ అన్నారు. టేకులపల్లి మండలంలో బావోజీతండా, దంతాలతండా, పాత లచ్చగూడెం, కిష్టారం పాఠశాలను మంగళవారం సందర్శించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి, నోట్ బుక్స్ ను సక్రమంగా వినియోగం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చని తెలిపారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి..



కూసుమంచి, నవంబర్ 19 (ప్రభాతవార్త) :

ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు మహ్మద్ హఫీజుద్దీన్ అన్నారు. మంగళవారం కూసుమంచి మండలకేంద్రంలోని మినీ గాంధీభవన్‌లో నిర్వహించిన మాజీ ప్రధాని, ఉక్కుమహిళ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానిగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారన్నారు. అదే స్ఫూర్తిగా నేడు రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, మాజీ సర్పంచ్ చెన్న మోహన్, సాజీద్‌పాషా, లింగారెడ్డి, దాసోజు వెంకటేశ్వర్లు, బొల్లికొండ శ్రీను, బానోత్ పీర్యానాయక్, బారి వీరభద్రం, గుండా భూపాల్‌రెడ్డి, శివాలయం పాలక మండలి చైర్మన్ రేలా ప్రదీప్‌రెడ్డి, మహ్మద్ రఫీ, చిన్నం సంగయ్య, బెల్లంకొండ వెంకన్న, చాట్ల పరశురాం, గుడుపూడి రాధాకృష్ణ, ఆలేటి రాంబాబు, గుండా బుచ్చిరెడ్డి, కందుల వెంకన్న, బస్సా మాధవరెడ్డి, తేజావత్ భిక్షం, షేక్ నాగుల్‌మీరా, తేజావత్ సైదానాయక్, తిర్మల్ తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి

### -రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో ఘనంగా భారతరత్న ఇందిరా గాంధీ జయంతి వేడుకలు 19వ తేదీన భారత రత్న ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బ్రిడ్జి రోడ్డు లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసినటువంటి నివాళి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ముఖ్య అతిథిగా హాజరై పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ ... ఎన్నో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న అప్పటి భారతదేశ వ్యవస్థను, ఆర్థికంగా స్థిమితపరిచి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజా ప్రభుత్వంగా మలిచి ఈ దేశానికి ఆదర్శంగా నిలిచి, ప్రజల ఆదరాభిమానాలు ధనించిన మహనీయురాలు ఇందిరా గాంధీ అని కొనియాడారు. ఆమె భారత దేశంలో జన్మించటం మనందరి అదృష్టమని అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తికి మార్గదర్శి ఇందిరాగాంధీ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగామండల నాయకుడు రత్నం రమాకాంత్ మాట్లాడుతూ ... మహిళా శక్తికి మార్గదర్శిగా నిలిచిన మహోన్నత నాయకురాలు ఇందిరా గాంధీ అని,పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎన్నో చట్టాలను తెచ్చి వారికి బాటలు వేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియను మొదలు పెడుతున్న విషయాన్ని గుర్తు చేశారు.గతంలో ఇందిరమ్మ పేరుమీద ఏ పథకం ప్రారంభించినా కూడా పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే విజయవంతమైందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, అరికెల తిరుపతిరావు, పెద్దినేని శ్రీనివాస్, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, చెగొండి శ్రీనివాస్, మామిడి పుల్లారావు, కాపుల శ్రీను, తాంబళ్ల కృష్ణార్జున రావు, యూత్ నాయకులు పుల్లగిరి నాగేంద్ర, జమిర్, మహిళలు మానే కమల, కేతినేని లలిత, బోడ మణి, సత్యావణి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

విప్లవాత్మకమైన సంస్కరణలతో భారతదేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన భారతదేశపు తొలి మహిళా ప్రధాన మంత్రి, భారతరత్న ఇందిరాగాంధీ అని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడారు. భారతమాజీ ప్రధాని ఇందిరాగాంధీ 107వ జయంతి వేడుకలు దుమ్ముగూడెం మండలంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించి దుమ్ముగూడెం పీహెచ్‌సీలోని రోగులకు పాలు, పండ్లు, రొట్టెలను పంచిపెట్టారు. దేశ సమైక్యతకు, దేశ సమగ్రతకు పాటుపడిన తొలి మహిళా ప్రధానిగా ఇందిరాగాంధీ ఖ్యాతి చెందారని పలువురు నాయకులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు లంకా శ్రీనివాసరావు, మోటుపల్లి స్వామి, కెల్లా శేఖర్, గద్దం బాలాజీ, పిలకా వెంకటరమణారెడ్డి, రాజేష్, భద్రి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఏఎస్ పరీక్షకు విద్యార్థులను సిద్ధం చేయండి

### -ఎంఈవో టీ.రమ

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త ::



భద్రాచలం పట్టణంలోని జగదీష్ కాలనీలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను మంగళవారం మండల విద్యాశాఖాధికారి టీ.రమ సందర్శించారు. ప్రార్థన సమయానికి హాజరైన మండల విద్యాశాఖ అధికారి తరగతులను, విద్యార్థుల నోటు పుస్తకాలు, వర్క్ బుక్స్ పరిశీలించారు. ఉపాధ్యాయుల యొక్క తరగతి బోధనను కూడా పరిశీలించడం జరిగింది. విద్యార్థులను చదివించడం , రాయించడం చేశారు.అనంతరం ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించి జిల్లా కలెక్టర్ గారి ప్రత్యేక శ్రద్ధతో ఎఫ్ఎల్ఎన్‌లో ప్రధాన సామర్థ్యమైన రాయడం అభివృద్ధి పరచడానికి అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో అందజేసిన నోట్స్‌లను క్రమం తప్పకుండా ఉపాధ్యాయులు విద్యార్థులతో రాయించాలని, డిసెంబర్ 4న జరిగే ఎన్ఏఎస్ పరీక్షకు ప్రాక్టీస్ పేపర్ల ద్వారా విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వాలని 3,6 తరగతుల ఉపాధ్యాయులకు సూచించారు. ఎఫ్ఏ-1,ఎఫ్ఏ-2,ఎస్ఏ -1 విద్యార్థుల మార్కుల ప్రగతికి సంబంధించిన రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సబ్ జైల్లో టిబి,హెచ్ఐవి వ్యాధుల పై అవగాహన

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



టీబి ముక్త్ భారత్ క్యాంపెయిన్ లో భాగంగా మంగళవారం భద్రాచలంలోని ప్రత్యేక సబ్ జైలు ప్రాంగణంలో జైలు సూపరింటెండెంట్ ఉపేందర్ అధ్యక్షతన ఆక్టివ్ టిబి కేస్ ఫైండింగ్ ప్రోగ్రాం మరియు హెచ్ఐవి స్క్రీనింగ్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సాతి ఎన్జీవో కో.ఆర్డినేటర్ డాక్టర్ దేవేందర్, హెచ్ఐవి సెక్స్‌వల్ డిసీజెస్ గురించి వివరించారు. అదనపు జిల్లా క్షయ వ్యాధి ప్రోగ్రాం ఆఫీసర్ డా. సాయి కళ్యాణ్ మాట్లాడుతూ .. క్షయ వ్యాధి లక్షణాలు, రెండు వారాల నుంచి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం బరువు తగ్గడం, రాత్రిళ్లు చెమటలు పట్టడం, దగ్గినప్పుడు తెమడ లో రక్తం పడటం వంటివి ఉన్నట్లయితే దగ్గరలోని హాస్పటల్‌కు వెళ్లి తెమడ పరీక్ష, ఎక్స్‌రే పరీక్ష ద్వారా టీబీ నిర్ధారణ అయితే ఆరు నెలలు క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చునని తెలియజేశారు. క్షయ వ్యాధి గ్రస్తుడు మందులు వాడుతున్న అంత కాలం ప్రతి నెల రూ.1000 పోషణ భత్యం నిమిత్తం నిక్షయ పోషణ యోజన పథకం ద్వారా ఇవ్వడం జరుగుతుందని, క్షయ వ్యాధి అనుమానితుల వద్దనుండి తెమడ శాంపిల్స్ సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాచలం సెక్యూర్ ఎన్జీవో సిబ్బంది, డిస్ట్రిక్ టిబి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శిరీష, జిల్లా టీబీ పీపీఎం/పీఎస్ఎం కో.ఆర్డినేటర్ సోమయ్య, టిబి హెల్త్ విజిటర్ తెల్లం పద్మ పాల్గొన్నారు.

## ద్వాదశ జ్యోతిర్లింగాలకు అన్నాభిషేకం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో వెలసి ఉన్న శివాలయంలో ద్వాదశ జ్యోతిర్లింగాలకు మంగళవారం అన్నాభిషేకం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్తీకమాసం స్వామి వారి జన్మనక్షత్రమైన ఆరుద్ర నక్షత్రం రోజున ద్వాదశ జ్యోతిర్లింగాలకు ఆలయ అర్చకుడు రాఘవశర్మ ఆధ్వర్యంలో శాస్త్రయుక్తంగా అన్నాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు భక్తులు ద్వాదశ జ్యోతిర్లింగాలకు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఆర్టీసీలో కార్మిక సంఘాల ఏర్పాటుకు అనుమతినివ్వాలి

### -సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



ఆర్టీసీ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాట నిర్వహించేందుకు యూనియన్లు కచ్చితంగా ఉండాలని అటువంటి ఆర్టీసీ కార్మిక యూనియన్లను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతినివ్వాలని కోరుతూ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం ఆర్టీసీ డిపో గేటు నందు భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నాలో సీనియర్ నాయకుడు ఎం.వి.వి.ఎస్ నారాయణ మాట్లాడుతూ ఆర్టీసీలో కార్మిక సంఘాలు అనుమతించాలని గుర్తింపు సంఘ ఎన్నికలు జరపాలని, సిసిఎస్ ఎన్నికలు జరపాలని పెంచిన పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అన్ని కేటగిరిలో ఖాళీలను భర్తీ చేయాలని ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరారు. కార్మిక సంఘాలను ఆర్టీసీలో అనుమతి నియోజకవర్గం భవిష్యత్తులో సిఐటియు ఆధ్వర్యంలో ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం పై సమస్యలన్నిటిని పరిష్కరించాలని డిపో మేనేజర్ గారికి వినతి పత్రం సమర్పించడం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ ఎంబి నర్సా రెడ్డి, నకిరేకంటి నాగరాజు,బిపిఎల్ అజయ్,టి.మత్తయ్య,మురళీకృష్ణ,అన్ని రంగాల నుండి సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

## లగచర్ల రైతులపై కేటీఆర్‌ది మొసలి కన్నీరు

### -సీతమ్మసాగర్ భూ నిర్వాసిత రైతాంగ అధ్యక్షుడు కొమురం దామోదర్‌రావు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలోని లగచర్ల ప్రాంత రైతులపై బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కేటీఆర్ ఆవేదన మొసలికన్నీరు లాంటిదని దుమ్ముగూడెం మండల సీతమ్మ సాగర్ ప్రాజెక్టు భూ నిర్వాసితుల అధ్యక్షుడు కొమురం దామోదర్‌రావు అన్నారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో



తెలుపుతూ లగచర్ల ప్రాంతంలో రైతుల భూములకు రూ.60 నుంచి రూ.80లక్షలు విలువ ఉంటుందని కేటీఆర్ సీతమ్మసాగర్ ప్రాజెక్టు నిర్వాసితుల రైతాంగ భూములకు బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.8లక్షలే నష్టపరిహారం చెల్లించారని ఆయన ఎద్దేవా చేశారు. ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలు కరోనా భయంలో ఉన్న సమయంలో గ్రామసభలు నిర్వహించి రైతులు మొరపెట్టుకున్నా వినకుండా బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం సీతమ్మసాగర్ నిర్వాసిత రైతాంగానికి ఎకరానికి రూ.8లక్షలే చెల్లించి చేతులు దులుపుకున్నారని ఆయన ఆరోపించారు. లగచర్ల ప్రాంతంలో రైతులకు రూ.60 నుంచి రూ.8లక్షలు చెల్లించాలని, కేటీఆర్ డిమాండ్ చేయడం నిజమే అయితే సీతమ్మసాగర్ భూ నిర్వాసితులకు తక్కువ పరిహారం చెల్లించి ఎందుకు నిర్లక్ష్యం వహించారని ఆయన ప్రశ్నించారు. సీతమ్మసాగర్ నిర్వాసిత రైతాంగానికి రెండవ సర్వేలో తీసుకోబోతున్న భూములకు నష్టపరిహారం ఎకరానికి రూ.30లక్షలు వచ్చేలా, ప్రతిపక్ష పార్టీలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఒత్తిడి తెచ్చి రైతులకు న్యాయం చేసేలా పోరాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సమగ్ర ఇంటింటి సర్వేలో సరైన వివరాలు పొందుపరచాలి

### ఎంపివో వెంకటేశ్వరరావు.

ప్రభాతవార్త పినపాక నవంబర్ 19.



సమగ్ర ఇంటింటి సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్లు ఇంటి యజమానుల వద్ద నుంచి సరైన సమాచారం తీసుకోవాలని ఎంపీ ఓ వెంకటేశ్వరరావు సూచించారు. కుటుంబ సర్వేలో ఆధార్‌కార్డుల నెంబర్లు సరిగ్గా నమోదు చేయాలని,పత్రాలపై తప్పులు లేకుండా జాగ్రత్త పడాలని సూచనలు చేశారు.మండల పరిధిలోగల వలస ఆదివాసి గ్రామం టేకులగూడెంలో జరిగే సర్వేను మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎన్యుమరేటర్లకు సహకరించి సరైన సమాచార మందించాలని కోరారు.సర్వే సమగ్రంగా పక్కాగా చేపడుతున్నట్లుగా తెలిపారు. కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ ఆశయాలే కాంగ్రెస్‌కు రక్ష...



*పాల్వంచ టౌన్, నవంబర్ 19 - ప్రభాతవార్త:*
స్వర్గీయ ఇందిరాగాంధీ ఆశయాలే కాంగ్రెస్ కార్యకర్తలకు రక్ష అని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారత మాజీ ప్రధాని, స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మంగళవారం పట్టణ పరిధిలోని అయ్యప్పనగర్ లో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరాగాంధీ చిత్రపటానికి కొత్వాల తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పాటుపడిన మహోన్నత వ్యక్తి ఇందిరాగాంధీ అని అన్నారు. ఆమె ఆశయాలకనుగుణంగానే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమె పేరు మీద మహిళలకు ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మీ, గృహ జ్యోతి, ఇందిరా మహిళా శక్తి వంటి పథకాలు చేపట్టిందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఇందిరాగాంధీ ఆశయాలకనుగుణంగా జీవించాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులుఎస్వీఆర్కే ఆచార్యులు, వెంకటేశ్వర్లు, చాంద్ పాషా, కాపా శ్రీను, పాకలపాటి రోశయ్య చౌదరి, బాషా, చెన్నూరి రాము, కోలేటి అలివేలు, నూనావత్ దేవా, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 19 - ప్రభాతవార్త:*



భారతదేశ మొదటి మహిళా ప్రధాని ,ఉక్కు మహిళ, భారతరత్న, స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గారి జయంతి సందర్భంగా ఈరోజు కొత్తగూడెం పట్టణ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద ఉన్నటువంటి ఇందిరా గాంధీ విగ్రహం వద్దకు చేరుకొని పూలమాలలు వేసి నివాళులు అర్పించినటువంటి కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీ లీ.తి.రజాక్ గారు, కాసుల వెంకట్ గారు, మోత్కూరి ధర్మారావు గారు, మాద శ్రీరాములు గారు, అర్జున్ రావు గారు, డాక్టర్ ముజాహిద్ ఖాన్ గారు, రాజనర్సు, వార్డ్ కౌన్సిలర్ పల్లపు లక్ష్మణ్ గారు, మొగిలిపాక శ్రీనివాస్, కొండ,యువ నాయకులు లీ.తి. సవీర్,పద్మా రావు , మహిళా నాయకురాలు ఆర్ఎంపి గాయత్రి ,విజయలక్ష్మి, మహిళలు పాల్గొన్నారు

## నవ సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడిగా బుర్ర ధర్మయ్య గౌడ్





*కొత్తగూడెం టౌన్, నవంబర్ 19 - ప్రభాతవార్త:*
నవ సంఘర్షణ సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా బుర్ర ధర్మయ్య గౌడ్ ఎంపికయ్యారు. హైదరాబాదులోని సర్వాయి పాపన్న గౌడ్ భవన్ లో జరిగిన సమావేశంలో సమితి జాతీయ అధ్యక్షుడు పంజాల జైహింద్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షుడు అక్క గజేంద్ర యాదవ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ధర్మయ్య గౌడ్ మాట్లాడుతూ నవ సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో ఐక్యత, అభివృద్ధి కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు. తను నమ్మి పదవి అప్పజెప్పినందుకు రాబోయే కాలంలో జిల్లా వ్యాప్తంగా బీసీ సంఘాల ఐక్యతతో ముందుకు సాగుతూ బీసీల అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనకు ఈ పదవిని అప్పగించిన జాతీయ అధ్యక్షుడు పంజాల జైహింద్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షుడు అప్క గజేంద్ర యాదవ్ లకు ధన్యవాదాలు తెలిపారు.

## ముగ్గులతో వాకిళ్లకు అందం - చదువుతో జీవితాలు మధురం

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 19 - ప్రభాతవార్త:*



అందమైన ముగ్గుల హరివిల్లులతో వాకిళ్లు అందంగా మారతాయని, చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరితే జీవితాలు సుమసురంగా తయారవుతాయని జిల్లా కేంద్ర గ్రంథాలయం గ్రంథ పాలకురాలు మణిమృదుల అన్నారు.. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పలు పాఠశాలలకు చెందిన విద్యార్థినిలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథ పాలకురాలుమాట్లాడుతూ.. దుమ్ము కొట్టుకుపోయిన వాకిళ్లు సైతం రంగురంగుల ముగ్గులతో ముస్తాబు చేస్తే చూడముచ్చటగా ఉంటాయని.... ఏ స్థితిలోని వారైనా కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని చెప్పారు... గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పిల్లల్లో సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు పలు రకాల కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, ప్రతిభకు పదును పెట్టి వెన్నుతట్టి ప్రోత్సహిస్తే కొత్త కొత్త ఆలోచనలు ఆవిష్క ృతమవుతాయని చెప్పుకొచ్చారు.. విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకొని పైకి రావాలని... దేనినైనా శోధించి సాధిస్తే ఆ సంతృప్తి వేరుగా ఉంటుందని అన్నారు.. అబ్దుల్ కలాం అన్నట్లు గొప్ప గొప్ప కలలుకని వాటిని సాకారం చేసుకున్న నాడు జాతి గర్వించే బిడ్డలుగా తీర్చిదిద్దబడతామని చెప్పుకొచ్చారు .. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు జీ మణి మృదుల వివిధ గ్రంథపాలకులు మధు బాబు నాగన్న వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ప్రసన్న, సరోజినీ, రవి మరియుఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాఠకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈవో

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 19 - ప్రభాతవార్త:*
మున్సిపాలిటీ పరిధిలోని చిట్టి రామవరం ప్రాథమిక పాఠశాల, రైటర్ బస్తీ ప్రాథమిక పాఠశాలను కొత్తగూడెం మండల విద్యాశాఖ అధికారి ప్రభుదయాళ్ అకస్మాత్తుగా సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు., ఉపాధ్యాయులకు తగు సూచనలు ఇచ్చారు. మధ్యాహ్న భోజన తయారీ విధానాలను పరిశీలించి, వంట వారికి సూచనలు ఇచ్చారు. విద్యార్థుల సంక్షేమం కోసం సాధ్యమయ్యే రీతుల్లో సకల చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను కోరారు. త్వరలో పాఠశాలల వార్షిక పర్యవేక్షణలు సైతం నిర్వహిస్తామని తేదీ ముందే వెల్లడిస్తామని తెలిపారు. మండలం విద్యారంగంలో ముందుండేలా సకల చర్యలు తీసుకునేటట్లు అందుకు తోడ్పాటు అందించాలని కోరారు.

## నృత్య ప్రదర్శనలో శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతి



*పాల్వంచ టౌన్, నవంబర్ 19 - ప్రభాతవార్త:*
పట్టణ పరిధి కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన విద్యార్థులు నృత్య ప్రదర్శనలో ప్రతిభ కనబర్చారు. హైదరాబాద్ లోని శ్రీ పొట్టి శ్రీరాములు వారి యూనివర్సిటీ ఆడిటోరియంలో కార్తీక మాసం సందర్భంగా రాష్ట్ర స్థాయి నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ నృత్య ప్రదర్శనలో శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన తేజస్విని ( 9వ తరగతి ), లాస్విత ( 6వ తరగతి ), అలియా ( 5వ తరగతి ) ధృవ ( 3వ తరగతి ) విద్యార్థినీ, విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చి నాట్య కళా మయూరి డాక్టర్ ప్రసున్న రాణి చేతుల మీదగా త్రిపురి, బుక్ ఆఫ్ రికార్డ్ గుర్తింపు సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభిందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రమ్య, ప్రైమరీ ఇంచార్చ్ స్వర్ణలత, హై స్కూల్ డీన్ మధు, సి ఇంచార్జ నాగబాబు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

-




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఈనెల 25 లోపు పూర్తి చేయాలి సీపీవో



*చంద్రుగొండ ప్రభాతవార్త*
స్తమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఈనెల 25 లోపు పూర్తి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సంజీవరావు ఎన్యుమరేటర్లను ఆదేశించారు. మంగళవారం చంద్రుగొండ రెవెన్యూ కార్యాలయంలో ఆయన మండలంలో జరుగుతున్న సమగ్ర సర్వే తీరును తహశీల్దార్ బి సంధ్యారాణిని అడిగి తెలుసుకున్నారు. సమగ్ర సర్వేలో జిల్లాలో చివరి భాగంలో చంద్రుగొండ మండలం ఉంటుందని ఆయన అన్నారు. సర్వేని వేగవంతం చేయాలన్నారు. ఎన్యుమరేటర్లు పూర్తిచేసిన సర్వే పత్రాలను ఆయన పరిశీలించారు. చంద్రుగొండ మండలంలో 14 గ్రామపంచాయతీల్లో 9,818 ఇల్లు ఉన్నాయని. వాటిలో ఇప్పటివరకు 6,054 ఇల్లు సర్వే పూర్తయినట్లు ఆయన తెలిపారు. అనంతరం పలుచోట్ల జరుగుతున్న సర్వే తీరును ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిటి ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



*చంద్రుగొండ ప్రభాతవార్త*
భ్తారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం చంద్రుగొండ ప్రధాన సెంటర్ లో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. దేశంలో గరీబ్ హటావ్, నినాదంతో పేదరిక నిర్మూలన కోసం ఆమె అహర్నిశలు కృషి చేశారన్నారు. భారత నాయకత్వ శక్తిని ప్రపంచానికి చాటిన ధీరవనిత, పేదల పెన్నిధిగా ఇందిరాగాంధీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా చెరగని ముద్ర వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ బోజ్యా నాయక్, మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, నాయకులు తుమ్మలపల్లి సురేష్, నల్లమోతు రమణ, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కేశబోయిన నరసింహారావు, సేవాదళ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, సంకా శంకర్, బడుగు శంకర్, ఎస్.కే అన్వర్, రెడ్డిపోగు సురేష్, కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు



*జూలూరుపాడు, నవంబర్ 19 - ప్రభాతవార్త:*
మండల పరిధిలోని పాపకొల్లులో రైతు ఒకటి సుధాకర్ మిర్చి తోటను మంగళవారం శాస్త్రవేత్తలు పరిశీలించారు కలుపు మందు కొట్టడం వలన పంట దెబ్బతిన్నది అని రైతు చేసిన ఫిర్యాదు మేరకు కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ వి లక్ష్మీనారాయణమ్మ ఉద్యాన శాస్త్రవేత్త బి శివ మండల వ్యవసాయ శాఖ అధికారి జి దీపక్ ఆనంద్, బి గోపికృష్ణ తదితరులు పొలాన్ని పరిశీలించారు

## కాంగ్రెస్ సేవాదళ్ ఉత్సవాలను విజయవంతం చేయాలి

*జూలూరుపాడు, నవంబర్ 19 - ప్రభాతవార్త:*



అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవా జిల్లా ప్రధాన కార్యదర్శి కొదుమూరి కోటేశ్వరరావు పేర్కొన్నారు హైదరాబాద్ గాంధీ భవన్ లో బుధవారం జరగనున్న సేవాదళ్ శతాబ్ది ఉత్సవాలలో జిల్లాలోని సేవాదళ్ కార్యకర్తలు నాయకులు పార్టీ అభిమానులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అనారోగ్య సమస్యలతో ఉరేసుకొని వృద్ధుడి ఆత్మహత్య

*కొత్తగూడెం క్రైం, నవంబర్ 19 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం పట్టణ ఫరిధిలోని చిట్టిరామవరం తండాకు చెందిన బానోత్ వాలా (62) ఏళ్ల వృద్ధుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం రామవరం టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బంధువులు, స్థానికుల కథనం ప్రకారం... చిట్టి రామవరం తండాలో బానోత్ వాలీ, అతని భార్య సాలికీలు ఇద్దరు నివాసం ఉంటున్నారు. ఇతని కుమారులు ఆ చుట్టు పక్కలనే నివాసం ఉంటున్నారు. బానోత్ వాలా గత కొంత కాలంగా మోకాళ్ల నొప్పులు కీళ్ల నొప్పులతో బాధపడుతున్నాడని, ఆ బాధలు భరించలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని మరణించాడని తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు, ముగ్గురు కుమారులు ఉన్నారు.

## పెద్దమ్మగుడి వద్ద సాయి భక్తులకు అన్న సంతర్పణ

*పాల్వంచ టౌన్, నవంబర్ 19 - ప్రభాతవార్త:*
పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురంలోని పెద్దమ్మతల్లి దేవాలయం వద్ద ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన అన్న సంతర్పణ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. మంగళవారం షిర్డీ సాయి బాబా భక్తుడు సారిపల్లి రామకృష్ణ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ శ్రీగిరి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కాపా శ్రీను, చాంద్ పాషా, పాల్గొన్నారు.

## విద్యా ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై అవగాహన

*పాల్వంచ టౌన్, నవంబర్ 19 - ప్రభాతవార్త:*
పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో యూత్ ఎంపవర్మెంట్ (యువత సాధికారిత) విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాల మీద అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. డ్రాప్ అవుట్ అవ్వకుండా ఉన్నంత విద్య అవకాశాల గురించి జీవన ప్రమాణాల గురించి తెలియజేయడం జరిగింది. యువతను శక్తివంతం చేయడానికి విధానపరమైన అవకాశాలు అవశ్యకతను పెంపొందించే దిశగా నైపుణ్యాలతో కూడిన విద్య అవకాశాల గురించి యువతకు తెలియజేయడంపై కొల్లి కల్పనా చౌదరి గారు ఒక సెషన్ తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కూనంనేని సాంబశివరావు, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ పద్మావతి మరియు కాలేజీ అధ్యాపకులు మరియు ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ రూప్లా నాయక్, వాలంటీర్స్ మోహన్, బొబ్బెల రమేష్ ,జలీల్ పాషా,అజ్జు తదితరులు పాల్గొన్నారు

## సెంట్రల్ కమిటీ మెంబర్లకు సన్మానం



*రుద్రంపూర్, నవంబర్ 19 - ప్రభాతవార్త:*
ఐఎన్ టీ యు సి సెంట్రల్ కమిటీలో కొత్తగూడెం ఏరియా నుండి ఎన్నిక కాబడిన సకినాల సమ్మయ్య, బూటుక రాజేశ్వర్ రావు, రామారావు, రావి నాగేశ్వరావులను ఐ ఎన్ టీ యు సి యూనియన్ ఆఫీస్ లో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు త్యాగరాజన్ గారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సన్మాన కార్యక్రమం లో కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ నాయకత్వంలో ఐ ఎన్ టీ యు సి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు. కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, సన్మాన గ్రహీతలు సమ్మయ్య, రాజేశ్వర్ రావు, ఎస్కే గౌస్, రామారావు, నాగేశ్వరావు. సైమన్,చిలక రాజయ్య, మోహన్ రెడ్డి,విప్లవ రెడ్డి, గోపు కుమార్ జి నవీన్, శంకర్, వల్లలా సంబమూర్తి, సక్రు, సందీప్, క్రిష్ణ, కొమరయ్య, సీతారాం రమాకాంత్, అనుకు రాజ్, ఏం కొమరయ్య్,తదితరులు పాల్గొన్నారు.


## సింగరేణి పెన్షనర్ల సమస్యలపై ఎంపీకి వినతి



*రుద్రంపూర్, నవంబర్ 19 - ప్రభాతవార్త:*
సింగరేణి కార్మికుల పదవీ విరమణ పెన్షన్ ను సవరించడానికి, వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో లేవనెత్తాలని మంగళవారం నాడు ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు ఆర్ రఘురాంరెడ్డిని ఖమ్మం లోని క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం చెల్లిస్తున్న పెన్షన్ ను ఎప్పటికప్పుడు సవరించాల్సి ఉన్నప్పటికీ దాన్ని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు వాపోయారు. చాలీచాలని పెన్షన్ తో కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, దానిని పరిష్కారించిలని ప్రభుత్వానికి ఎన్నోసార్లు ప్రాతినిధ్య వహించిన, దానిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని, ఫలితంగా సింగరేణి పెన్షనర్లు నిరాశ నిస్పృలలో కొట్టుమిట్టాడుతున్నారని, సమస్య తీవ్రతను గ్రహించి వచ్చే పార్లమెంటు సమావేశంలో లోక్ సభలో సమస్యను ప్రస్తావించి పరిష్కరింప చేయాలని సింగరేణి పెన్షన్ల సంఘం నాయకులు సయ్యద్ ఇస్మాయిల్, గుంపెనీ శ్రీనివాస రావు, ఎండీ వహీద్, మురళి షేక్ ఇంతియాజ్ అలీ తదితరులు తమ అభ్యర్థనను వినతి పత్రం ద్వారా తెలిపినారు . దానిపై ఎంపీ స్పందిస్తూ తప్పకుండా సమస్యను పార్లమెంట్లో లేవనెత్తి పెన్షనర్లకు లాభపడే విధంగా ఆదేశాలు ఇప్పించడానికి కృషి చేస్తానని ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

*జూలూరుపాడు, నవంబర్ 19 - ప్రభాతవార్త:*



మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ఇందిరాగాంధీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కొదుమూరి కోటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్ దుద్దుకూరి శ్రీనివాసరావు మ నున్న కృష్ణయ్య మద్దిశెట్టి వంశీ మంద బాబు రామిశెట్టి నాగేశ్వరరావు భూక్య అమృ తదితరులు పాల్గొన్నారు




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ**

## వ్యవసాయ కార్మికులకు 12 వేల రూపాయలు వెంటనే చెల్లించాలి



*కొత్తగూడెం టౌన్, నవంబర్ 19 - ప్రభాతవార్త:*
వ్యవసాయ కార్మికులకు ఆరు గ్యారెంటీలలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తానన్న 12 వేల రూపాయల బోనస్సు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మికులకు విద్య వైద్యం ఉచితంగా కల్పించాలని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో మొదటి ప్రాధాన్యత వ్యవసాయ కార్మికులకు ఇవ్వాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు ఆ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగింది అనంతరం డిమాండ్ తో కూడిన కరపత్రాన్ని ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం అనేక వాగ్దానాలు చేసిందని ఆ హామీలను అమలు చేయుటకు నేనే మేశాలు లెక్కిస్తుందని వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్స్ తో సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో పెద్ద ఎత్తున ప్రచార కమిటీ నిర్వహించి డిసెంబర్ 2న జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్కు సమర్పించనున్నామని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నాయిని రాజు నూపా భాస్కర్ బొర్రా వెంకన్న ఈసం చంద్రన్న సాయి వెంకటేశ్వర్లు లక్ష్మణ్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు

## చెకుముకి మండల స్థాయి సంబురాలను విజయవంతం చేయండి

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 19 - ప్రభాతవార్త:*



జనవిజ్ఞాన వేదిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ అధ్వర్యంలో "చెకుముకి మండల స్థాయి సంబురాలు"(పరీక్షలు) ఈ నెల 21వ తారీఖున జరుగుతాయని రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు ఆర్.వెంకటేశ్వరరావు, ప్రత్యేక ఆహ్వానితులు కస్తూరి, జిల్ల ప్రత్యేక ఆహ్వానితులు కొల్లునాగేశ్వరరావులు తెలియజేశారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.వీరభద్రంగారు, మోహనరావులు మాట్లాడుతూ... మండల స్థాయి లో వివిధ పాఠశాలల నుండి 8,9,10 తరగతుల ప్రథమ స్థానం పొందిన ముగ్గురు విద్యార్థులు ఒక జట్టుగా ఏర్పడి వారి పాఠశాల ప్రతినిధులుగా ఈ పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు. ప్రతి పాఠశాల నుండి ఒక జట్టు ఒక పేపరు కు సమాధానాలు రాస్తారని తెలియజేశారు. ప్రతి మండలంలో ఒక మండల కేంద్రం ఏర్పాటు చేశామని ఆ మండలకేంద్రంలో ఈ పరీక్షలు జరుతాయని ఆ విధంగా 21మండల కేంద్రాలు ఏర్పాటు చేశామని ఈ వివరాలు అన్ని ప్రధానోపాధ్యాయ ఉపాధ్యాయ సంఘాల వాట్సప్ గ్రూపులలో తెలియపరుస్తామని చెప్పారు. ప్రథమ స్థానం పొందిన వారు జిల్ల స్థాయి పరీక్ష ల లో పాల్గొంటారని తెలియజేశారు.

# సమాజహేతువు ..ర్యాగింగ్ ను తరిమికొడదాం

*మధిర నవంబర్ 19 ప్రభాతవార్త*

భవిష్యత్ తరాల మానవనరులపై తీవ్రప్రభావం చూపెట్టే ర్యాగింగ్ ను తరిమికొట్టాల్సిన అవసరం సమాజంపై ఉన్నదని మధిర పట్టణ ఎస్ఐ ఎన్.సంధ్య అన్నారు. మంగళవారం మధిర పట్టణంలోని ఎస్సీ కాలనీ లోని బాలికల ఉన్నత పాఠశాలలో ర్యాగింగ్ పై విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు అవగాహన సదస్సును నిర్వహించారు. సందర్భంగా ఎస్సై సంధ్య మాట్లాడుతూ, విద్యార్థులు తోటి విద్యార్థుల విద్యార్థులతో స్నేహ సోదరుభావంతో మెలగాలని అన్నారు ర్యాగింగ్ అనేది మానసిక స్థితిపై తీవ్ర ప్రభావంచూపుతుందని, తద్వారా భవిష్యత్తు ను కుంగతీస్తుందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కు మార్గం పాఠశాలలో



ప్రారంభమై కళాశాలలో కొనసాగుతుందని, ఈ సమయాలలో తమ భవిష్యత్తు లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యపై దృష్టిని సారించి ఉన్నత స్థితికి ఎదిగేందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని ఆమె సూచించారు. ర్యాగింగ్ అనేది చట్టపరిధిలో తీవ్రమైన శిక్షలకు కారణం అవుతుందని, విద్యార్థిని విద్యార్థులపై సీనియర్లు జూనియర్లపై వారి మనోభావాలను వ్యక్తిత్వాలను ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా ఏ విధంగానైనా ర్యాగింగ్ కి పాల్పడితే ర్యాగింగ్ చట్టం కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఇది వారి భవిష్యత్తుకు విఘాతం గా మారుతుందని తెలిపారు. ర్యాగింగ్ కు సంబంధించిన సంఘటనలు జరిగితే స్థానిక విద్యాసంస్థల ప్రిన్సిపాల్ కు, యాంటీ ర్యాగింగ్ కమిటీలకు సమాచారం ఇవ్వాలని ఎస్సై విద్యార్థినిలకు సూచించారు. పోలీస్ శాఖ ద్వారా చట్ట పరిధిలో షీ టీమ్స్ ను అందుబాటులో ఉంటాయని, అత్యవసర పరిస్థితిలో 100కు డయల్ చేసి సమాచారం అందించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం.. హెడ్ కానిస్టేబుళ్లు ప్రకాష్ రావు రవీందర్ రెడ్డి కానిస్టేబుల్ కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

# మనోవేదనకు గుర్రై మహిళ ఆత్మహత్యాయత్నం

## ఫైనాన్స్ సిబ్బంది ఫోన్ సంభాషణే కారణమా?

*మధిర నవంబర్ 19 ప్రభాతవార్త*

బ్యాంకు ద్వారా తీసుకున్న ర్నుణ విషయంలో తలెత్తిన అంశానికి సంబంధించి మనోవేదనకు గుర్రైన రాయపట్నం గ్రామానికి చెందిన కేతినేని రాజేశ్వరి అనే మహిళ మంగళవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. మధిర పట్టణంలోని ఐ ఆర్ ఈ పి క్రెడిట్ క్యాపిటల్ బ్యాంక్ ద్వారా ఈమె తండ్రి గుగ్గిళ్ళ వెంకటేశ్వరరావు (లేట్) తీసుకున్న రుణానికి ఈమెను బాధ్యురాలిని చేస్తూ సదరు బ్రాంచ్ సిబ్బంది మానసిక వేధింపులకు గురి



చేస్తున్నారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం సిపిఎం పార్టీ నాయకత్వంతో కలిసి బ్రాంచ్ కార్యాలయం ఎదుట ఆవేదనతో కూడిన నిరసన వ్యక్తం చేసిన సంగతి విధితమే. ఈ విషయమై నిన్న పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేశారు. కాగా బ్యాంకు సిబ్బందికి బాధితురాలికి మధ్య జరిగిన ఫోన్ సంభాషణ నేపథ్యంలో మనోవేదనకు గురైన బాధితురాలు మంగళవారం ఉదయం ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యాయత్నం చేసుకునేందుకు యత్నించింది. అంతకుముందు జరిగిన ఫోన్ సంభాషణలను సిపిఎం నాయకులకు చేరవేసి తాను ఆత్మహత్య చేసుకున్నట్లు, తన తండ్రి ఆస్తి నా కొడుకుకు సంక్రమించేలా చూడాలని కోరింది. ఆమె ద్వారా వాట్సఅప్ సమాచారాన్ని అందుకున్న సిపిఎం నాయకుల సూచన మేరకు గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్తలు ఆమె ఇంటికి వెళ్లి ఆమె ప్రయత్నాన్ని అడ్డుకొని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

# ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి

*మధిర నవంబర్ 19ప్రభాతవార్త*

మండలంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో వేగాన్ని పెంచాలని ఖమ్మం ఆర్డిఓ జి నరసింహారావు కోరారు. మంగళవారం ఆయన మధిర మండల పరిధిలోని వంగవీటి సిరిపురం గ్రామాలలో పర్యటించారు. వంగవీడు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆయన స్థానిక రైతులతో కొనుగోలు ప్రక్రియ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కేంద్రం పరిధిలో నిబంధనల మేరకు రైతులు పండించిన పంటను మద్దతు ధర కు కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కొనుగోలు సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా రైతన్నకి ప్రయోజనం చేకూర్చే విధంగా ధరను నిర్ణయించాలని, అలాగే కొనుగోలు బోనస్ వర్తించేలా చెల్లింపు ప్రక్రియను కొనసాగించాలని ఆదేశించారు. అనంతరం సిరిపురం గ్రామానికి చేరుకున్న ఆర్డిఓ గ్రామంలో సామాజిక సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తున్న ఇంటికి వెళ్లిన ఆయన ఇన్యూమరేటర్ కుటుంబ సభ్యుల నుంచి సేకరిస్తున్న వివరాలను పర్యవేక్షించారు. సమగ్ర సర్వే కు సంబంధించి కుటుంబము సభ్యుల నుండి పూర్తిస్థాయి వివరాలను పారదర్శకంగా



సేకరించాలని వారి నుండి వచ్చే ప్రశ్నలకు అవసరమైన సమాధానాలను ఇవ్వడం ద్వారా సర్వే నివేదికలో పొందుపరిచిన అన్ని అంశాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట మధిర తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఆర్ఐ భాను ప్రసాద్, మురళి పలువురు సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా ఇందిరమ్మ జయంతి



*మధిర నవంబర్ 19 ప్రభాతవార్త*

దేశ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 107వ జయంతి ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయం కేశవభవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్త్రీశక్తిని తక్కువగా అంచనా వేసే ఆ రోజుల్లో ఒక మహిళ ప్రధానమంత్రిగా దేశానికి మార్గ నిర్దేశకమైన పాలనను అందించిన ఘనత ఆమెది అన్నారు. గరీబీ హఠావో అనే నినాదంతో ప్రజలను చైతన్యపరిచి పేద,బడుగుల అభివృద్ధి కోసం పరితపించిన ఉక్కు మహిళ ఇందిరమ్మేనని అన్నారు. చివరికి దేశ కోసం తన ప్రాణాన్ని కూడా అర్పించారని అన్నారు. అలాంటి వారిని కచ్చితంగా స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి రవికుమార్ బాణావత్ వెంకటరమణ నాయక్ కర్నాటి రామారావు, బొమ్మకంటి హరిబాబు.. షేక్ బాజీ.. బిట్రా ఉద్దండయ్య పత్తపరపు సంగయ్య, కోట డేవిడ్, ఆదిమూలం శ్రీనివాస రావు, మైలవరపు చక్రి, బండారు నరసింహారావు, ఎర్రగుంట రమేష్, సురేష్ పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## పత్తి, ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని పరిశీలించిన ఏసిపి



*(మధిర నవంబర్ 19 ప్రభాతవార్త)*

ఖమ్మం పోలీస్ కమిషనర్ ఆదేశాలతో వైరా ఏసిపి ఎంఏ.రెహమాన్ మంగళవారం మండల పరిధిలోని సిసిఐ పత్తి, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అమరావతి టెక్స్టైల్ ప్రైవేట్ లిమిటెడ్, మంజీత్ కాటన్ మిల్లులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాల్ని పత్తి కొనుగోలు,పత్తి ట్రాన్స్పోర్ట్, బిల్లులు తదితర అంశాలపై రైతులతో నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తేమశాతం చూసే పరికరంతో స్వయంగా తనిఖీ చేసి చూశారు.తేమ శాతం పేరుతో ఇబ్బందులు తలెత్తకుండా నిబంధనలు ప్రకారం పూర్తి పారదర్శకంగా ప్రక్రియ కొనసాగించాలని సూచించారు. సీసీఐ లో కొనసాగుతున్న ప్రక్రియలో ఏలాంటి సమస్యలు లేకుండా ప్రశాంతంగా ప్రక్రియ కొనసాగుతుందని ఈ సందర్భంగా పలువురు రైతులు తెలిపారు. అలాగే ఇల్లూరు గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఏదైనా శాంతి భద్రతల సమస్య తలెత్తే స్థానిక పోలీసుల సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి, పట్టణ ఎస్ఐ సంధ్య పాల్గొన్నారు

## ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

*ముదిగొండ నవంబర్ 19 (ప్రభాతవార్త)*

స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 107వ జయంతి సందర్బంగా ముదిగొండ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సునీత ఎలిజిబెత్ మరియు రెవిన్యూ సిబ్బందితో కలిసి ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు ఇందిరాగాంధీ విశిష్ట సేవలను గుర్తు చేసుకుంటూ,. స్వతంత్ర భారతదేశం చరిత్రలో ఆమె పాత్రను కొనియాడుతూ, ఆమె ఆదర్శాలను కొనసాగించాలన్నారు..ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ వహీదా సుల్తానా, ప్రసన్న కుమార్, సీనియర్ అసిస్టెంట్ నాగ లక్ష్మీ, జూనియర్ అసిస్టెంట్లు జ్యోతి రవీందర్, జాన్ పాషా,రమా దేవి,రఫీ,అబ్బాస్, ధరణి ఆపరేటర్ ప్రవీణ్, రికార్డు అసిస్టెంట్ సత్యా నందం,చైన్ మెన్ జానీ మియా, అటెండర్లు ఉపేంద్రమ్మ,నిహారిక తదితరులు ఉన్నారు.

## పత్తి కొనుగోళ్లలో అవకతవకలకు అవకాశమివ్వొద్దు

*ముదిగొండ నవంబర్ 19:*

న్యూ లక్ష్మీపురం గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ఉష శ్రీ జిన్నింగ్ మిల్లును తహశీల్దార్ సునీత ఎలిజిబెత్ ఆకస్మిక తనిఖీ చేసి, కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం రైతుల వద్ద పత్తి కొనుగోలు జరగాలని అలాగే సీసీఐ కొనుగోలు కేంద్రంలో పత్తి కొనుగోళ్ల ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు అవకాశం ఇవ్వొద్దని అన్నారు. అంతకుముందు మిల్లులో రైతులతో మాట్లాడి ధర, విక్రయ పద్ధతిని అడిగి తెలుసుకున్నారు. మిల్లులో ప్రవేశం మొదలు తేమశాతం పరీక్ష పరిశీలన, తూకం, విక్రయం ధర, రైతుల వేలిముద్రతో కూడిన ఆధార్ అను సంధానం, ఓటీపీ విధానాన్ని కంప్యూటర్లో ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆమె వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసన్న కుమార్, నేల కొండపల్లి మార్కెట్ కమిటీ మెంబర్ నాగేశ్వరి, జిన్నింగ్ మిల్ నిర్వాహకులు రమేష్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో హరే కృష్ణ మూమెంట్ సంస్థ అల్పాహారం

**మంత్రి తుమ్మలను కలిసిన సంస్థ నిర్వాహకులు**

**వెంటనే స్పందించి ఖమ్మం జిల్లా కలెక్టర్‌తో మాట్లాడిన మంత్రి**

**కిచెన్ షెడ్లు ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశం**



**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అల్పాహారం అందిస్తామని అందుకు అవసరమైన సహకారం అందించాలని హరే కృష్ణ మూమెంట్ సంస్థ నిర్వాహకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరారు. మంగళవారం హైదరాబాదులో ఉన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలుసుకొని ఖమ్మం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కిచెన్ షెడ్లు ఏర్పాటు చేస్తే తాము విద్యార్థులకు అల్పాహారం అందిస్తామని తెలియజేశారు. దీంతో స్పందించిన మంత్రి తుమ్మల వెంటనే ఖమ్మం జిల్లా కలెక్టర్కు ఫోన్ చేసి విషయం చెప్పి కిచెన్ షెడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీనిపై స్పందించిన మంత్రి మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో అల్పాహారం అందించే నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని అన్నారు. సంస్థ బాధ్యులు కౌటిల్యదాస్ ,రవి, సులోచన దాసులు మంత్రి తుమ్మలకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ మంత్రి తుమ్మల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు కలెక్టర్ తో మాట్లాడి పనులు వేగావంతం చేయాలని సూచించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



## ట్రాఫిక్ పోలీసుల కొరడా

**వింత శబ్ద కాలుష్యంపై ప్రత్యేక డ్రైవ్**

**ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు తొలగింపు**

**ప్రతి వాహదారుడికి జరిమానా**

**ఏసీపి బాణాల శ్రీనివాసులు**

**క్రైమ్ ఖమ్మం నవంబర్ 19 ప్రభాతవార్త**

జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ఆదేశాల మేరకు మంగళవారం నగరంలో ట్రాఫిక్ పోలీసులు పెద్ద ఎత్తున ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కొరడ ఝళిపించారు ట్రాఫిక్ ఏసిపి బాణాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో మోడీ ఫైర్ సైలెన్సర్లపై ప్రతి ఒక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున జరిమానా విధించారు ద్విచక్ర వాహనాలకు ఇలాంటి అమర్చి వింత శబ్ద కాలుష్యం కలిగించే 25 సైలెన్సర్లను ఈ సందర్భంగా తొలగించారు ఇటీవల కాలంలో కొందరు బుల్లెట్ వాహనాలపై ఇలాంటివి అమర్చి ప్రజలకు ఇబ్బంది కలిగే రీతిలో శబ్ద కాలుష్యానికి పాల్పడుతున్నారు కొందరు ద్విచక్ర వాహనాలకు సంబంధించిన సంస్థ ఇచ్చిన సైలెన్సులను మార్పు చేసి అధిక శబ్దం వచ్చే వాటిని అమర్చడం వల్ల విపరీతమైన ధ్వని కాలుష్యం ఏర్పడి ప్రజల భయభ్రాంతులకు గురవుతున్నారు రోడ్లపై అకస్మాత్తుగా శబ్దాలు చేయడంతో ప్రజల పడుతున్న ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని ఫిర్యాదు వచ్చిన నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు దృష్టి సారించి నిబంధన విరుద్ధంగా వివరిస్తున్న వారిపై కఠిన చర్యలకు ఉపక్రమించారు కలిగించే వాహనాలు సీజ్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవడానికి ట్రాఫిక్ పోలీసులు పక్కా ప్రణాళికతో యోహాను రూపొందించారు ఒకవేళ నిబంధనలు అధికమించి వారికి ముందుగా సంబంధిత వాహనానికి ఉన్న మోపాడు ఫైనాన్స్ తొలగించి జరిమానా వేసి అవగాహన కల్పించనున్నారు తొలగించిన సైలెన్సర్ స్థానంలో ఆ సంస్థ ఇచ్చిన పోగ ఒక గొట్టాలని అమర్చాలని సూచిస్తూ ఈ డ్రైవ్ నిరంతరం జరుగుతుందని అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు వీటితోపాటు లైసెన్సు నెంబర్ ప్లేట్ సక్రమంగా లేని వాటిపై కూడా మెగా పెట్టామని ఆయా పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు చేస్తున్నట్లు ఏసిపి శ్రీనివాసులు వివరించారు ఈ కార్యక్రమంలో ఎం మోహన్ బాబు ఆర్ఐ సాంబశివరావు ఎస్సైలు రవి సాగర్ వెంకన్న రాము పాల్గొన్నారు

## పోలీసుల ఎదుట లొంగిపోయిన మహిళా మావోయిస్టు

**చర్ల, ప్రభాతవార్త :**

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లా పోలీసుల ముందు మహిళా మావోయిస్టు మంగళవారం లొంగిపోయింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రభాత్‌కుమార్ డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ .. లొంగిపోయిన నక్సలైట్ మప్రతాపూర్ ఏరియా మెడ్కి ఎల్‌వోఎస్ పార్టీలో సభ్యురాలైన అయతే నూరేటి అలియాస్ నందాని గుర్తించడం జరిగిందని, పోలీసుల నియాద్ నెల్ల నార్ పథకం ద్వారా, ప్రభుత్వ పథకాలకు ఆకర్షితురాలైన జనజీవన స్రవంతిలో కలుస్తుందని అన్నారు. ఈమె గతంలోసోనుపర్, టోటెబెథియా,కోయిలిబేరా ప్రాంతంలో పోలీసు స్టేషన్ పరిధిలోని వివిధ నక్సలైట్ కార్యకలాపాలలలో పాల్గొన్నారని తెలిపారు. అనంతరం ప్రభుత్వ నక్సల్ నిర్మూలన పథకం కింద రూ.25వేల చెక్కును అందజేసినట్లు, ఈ పథకం ద్వారా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. కావున మావోయిస్టుల అగ్రనాయకత్వం నుంచి ఒత్తిడికి గురైన నక్సలైట్ సంస్థతో సంబంధం ఉన్న గ్రామస్థాయి, పంచాయతీ స్థాయి, ప్రాంత స్థాయి, స్థానిక కార్యకర్తలను నిర్భయంగా పునరావాస పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమాజంలోని ప్రధాన స్రవంతిలో చేరడం ద్వారా కొత్త జీవితాన్ని ప్రారంభించండి అని కోరారు.

## కన్నులపండుగగా రామయ్య కల్యాణం





**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూల వరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్ర ధారణ, కంకణధారణ, యజ్ఞోప వీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**



జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఇందిరాగాంధీ 107 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ , నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, కాంగ్రెస్ నాయకులు కలిసి ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో వీరితో పాటు గిశిదిది సభ్యులు, జిల్లా వీతీది సెల్ అద్యక్షులు,శితిదిళీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం యాదవ్ , జిల్లా ।విగిగేది, మహిళా, సేవాదళ్, కిసాన్,శీది సెల్ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య , కాంగ్రెస్ సేవాదళ్ళు అధ్యక్షులు సయ్యద్ గౌస్, మోక్కా శేఖర్ గౌడ్ , బొడ్డు బొందయ్య , కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, దుద్దుకూరి వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్ , రాపర్తి శరత్,మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు గారు, మద్దినేని రమేష్,లీదీ ్ర పాషా, సూర్యనారాయణ నగర వీతీది, మైనారిటీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ , షేక్ అబ్బాస్,నగర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## యస్.బి.ఐ.టితో బహుళజాతి సంస్థ హనీవెల్ అవగాహనా ఒప్పందం

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 18, ప్రభాత వార్త:**




ప్రముఖ అంతర్జాతీయ సంస్థ హనీవెల్ తో తమ కళాశాల అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలియజేసారు. హైదరాబాదులో గురువారం ఐ.సి.టి. అకాడమీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన బ్రిడ్జ్ సదస్సులో ఈ మేరకు ఒప్పంద ప్రతాన్ని అందుకున్నారు. ఈ యమ్.ఒ.యు. ద్వారా అత్యాధినిక కోర్సుల పై తమ విద్యార్థులకు శిక్షణను అందిస్తారని వారు తెలిపారు.తమిళనాడుకు చెందిన ఐ.సి.టి. అకాడమీ వారి ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే బ్రిడ్జ్ సదస్సుకు బహుళజాతి కంపెనీలు మరియు రాష్ట్రానికి చెందిన వివిధ అనుబంధ కళాశాలలు సంయుక్తంగా పాల్గొంటాయని, ప్రతిభ కనబరచిన కళాశాలలకు అందించే సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ ను తమ కళాశాల అందుకున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. హనీవెల్ స్టూడెంట్ యమపవర్మెంట్ ప్రోగామ్ లో భాగంగా అడ్వాన్డ్ ఐటి స్కిల్స్ శిక్షణే ధ్యేయంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, జనరేటివ్ ఏ.ఐ., క్లౌడ్ కంప్యూటింగ్ వంటి అత్యాధునిక కోర్సులపై అవగాహనా కల్పిస్తామని వారు తెలిపారు.తమిళనాడు ఐ.టి. శాఖామంత్రి పళనివేళ్ త్యాగరాజన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రతిష్టాత్మకమైన సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ అందుకోవటం తమ కళాశాలకు గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు. రానున్న రోజులలో ఐ.సి.టి. అకాడమీ మరియు హానీవెల్ వారి సహకారంతో జరిగే శిక్షణా కార్యక్రమాల వల్ల తమ విద్యార్థులు బహుళజాతి కంపెనీల ప్లేస్మెంట్కు సిద్ధపడతారని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఐ.సి.టి. అకాడమీ అడిషినల్ ఛీప్ సెక్రటరీ కుమార్ జయంత్, సి.ఇ.ఒ. వి. శ్రీకాంత్, స్టేట్ హెడ్ గోపాల్, రిలేషన్ షిప్ మేనేజర్ షేక్ గౌస్ పాషా పాల్గొన్నారు.

# క్యూస్పైడర్స్ సంస్థలో ప్రతిభ చాటిన ప్రియదర్శిని విద్యార్థినులు

ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 19, ప్రభాతవార్త:

బహుళ జాతి సంస్థ క్యూస్పైడర్స్ నిర్వహించిన ఇంటర్వ్యూ లో ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలకు చెందిన 40 మంది విద్యార్థినులు సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా ఎంపిక అయ్యారు. మొత్తం 160 మంది విద్యార్థినులు నమోదు చేసుకోగా 90మంది విద్యార్థినులు గ్రూప్ డిస్కషన్ కు అర్హత సాధించారు, అందులో 40 మంది విద్యార్థినులు 3.5 లక్షల వార్షిక వేతనంతో ఎంపికయ్యారని, కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగాచైర్మన్ నవీన్ బాబు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు డిమాండ్లో ఉన్న సాంకేతిక నైపుణ్యాలను నేర్చుకోవడానికి మరియు పదును పెట్టడానికి ఇంటర్న్షిప్ లు సహాయపడుతాయని, ఇంజనీరింగ్ విద్యార్థులు తమ పాఠ్యపుస్తక సిద్ధాంతాలకు భిన్నంగా ప్రాజెక్ట్లపై పని చేయడానికి, విభిన్న క్లయింట్లతో పరిచయం పొందడానికి మరియు వాస్తవ పని



వాతావరణానికి వారిని బహిర్గతం చేయడానికి అవకాశాన్ని పొందుతారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు తమ ఉద్యోగానికి సరైన ప్లేస్మెంట్ పొందడానికి ఇంటర్న్షిప్ చేయడం ప్రయోజనకరంగా ఉంటుందని, విద్యార్థులకు రియల్ టైమ్ ఇండస్ట్రీ అనుభవం మరియు ఎక్స్పోజర్ పొందుతారని, విద్యార్థులు , ఫ్రెషర్లకు తాము ఎంచుకున్న కెరీర్ మార్గాన్ని అన్వేషించడానికి అవకాశాన్ని అందిస్తాయని, పారిశ్రామిక అనుభవం లేకుండా తాజా రెజ్యూమ్ కంటే హ్యాండ్ఆన్ అనుభవంతో కూడిన రెజ్యూమ్ వల్ల విద్యార్థులకు మంచి అవకాశాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, వివిధ విభాగాల అధిపతులు, ట్రెనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్, అధ్యాపకులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ఖమ్మం కార్పొరేషన్ నవంబర్ 19 ప్రభాతవార్త

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో మూడవ పట్టణ ప్రాంతంలోని పలుడివిజన్లో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను.ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ గారు లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి అందించడం జరిగింది. (కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు 8 సీఎంఆర్ఎఫ్ చెక్కులు 30) ఈ కార్యక్రమంలో వారితోపాటు ఉపమేయర్ ఫాతిమా జోహార ముక్తార్,ఎర్రం బాలగంగాధర్ తిలక్ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ ప్రముఖ నాయకులు కల్వకుంట్ల గోపాల్, బాణాల లక్ష్మణ్,శంకర్ నాయక్, నున్న మాధవరావు,రమేష్ గౌడ్,బెడదాం సత్యనారాయణ పాల్గొన్నారు.



## గ్రంథాలయ వారోత్సవాల లో ముగ్గుల పోటీలు

ఖమ్మం కల్చరల్ నవంబర్ 19, ప్రభాతవార్త

జిల్లా కేంద్ర గ్రంథాలయం లో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలో భాగంగా ముగ్గుల పోటీలు, చైర్స్ పోటీలు హైస్కూల్ స్థాయి విద్యార్థిలకు నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మున్సిపాలిటీ మేయర్ ఫోన్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ పాతిమ జోహార్ , జిల్లా పంచాయితీ ఆఫీసర్ ఆశాలత లు పాల్గొని మహిళలు గురించి ఆకాశంలో సగం మేము అనంత కోటి నక్షత్రంలో సగం అంటు మహిళలు అనేక రంగాలలో ముందుకు దూసుకు పోతున్నారని అన్నారు. రిడర్స్ కి మంచిగా చదువు కోవాలి ఉద్యోగాలు సంపాదించాలని చెప్పినరు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రంథాలయ కార్యదర్శి వి.అర్జున్ ( ఎఫ్.ఏ.సి), గ్రంథాలయ యూనియన్ అధ్యక్షులు కె.వి.ఎస్.ఐ.ఎన్ రాజు, కార్యదర్శి ఎండి ఇమామ్, ఆఫీస్ స్టాఫ్ భాస్కర్ , కనకవల్లి, ఎస్ లలిత కుమారి , కె.రవి , బి.బాబు, విజయ కుమారి , రోజా , కిషోర్ , సిహెచ్ శ్రీనివాస్ , యం.రోహిత్ , మల్లికార్జున్ మొదగులవారు పాల్గొన్నారు

# మాజీ మంత్రి హరీష్రావు పర్యటనను విజయవంతం చేయండి



బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు తాత మధు

ఖమ్మం ప్రత్యేక ప్రతినిధి, నవంబర్ 18, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం తమ నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారు అంటూ ఆరోపఈనెల 21 నుండి రెండు రోజులు పాటు ఖమ్మం జిల్లాలో మాజీ మంత్రి హరీష్ రావు పర్యటన జరుగుతుందని ఆ పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాత మధు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రం ఖమ్మంలోని పార్టీ కార్యాలయంలో మధు అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 21 సాయంత్రం మాజీ మంత్రి హరీష్ రావు ఖమ్మం జిల్లాకు సాయంత్రం 6 గంటలకు పెవిలియన్ గ్రౌండ్ కు చేరుకుంటారని అక్కడనుండి జడ్పీ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వరకు లగచర్ల బాధితులకు సంఘీభావంగా జరిగే కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొంటారని మధు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి పార్టీ కార్యకర్తలు గిరిజన బిడ్డలు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈనెల 22వ తేదీ ఉదయం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లోని పత్తి మార్కెట్ ను సందర్శిస్తారని మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య తో పాటు ఇతర ప్రతినిధి బృందంతో కలిసి ఆయన మార్కెట్లో పత్తి రైతులు మిర్చి రైతులతో నేరుగా మాట్లాడి రావే క్రయవిక్రయాల వ్యవహారాలపై వివరాలు అడిగి తెలుసుకుంటారని పేర్కొన్నారు. అనంతరం అక్కడనుండి చింతకాని మండలం ప్రొద్దుటూరు లచ్చగూడెం గ్రామాల్లో పర్యటించి ఇటీవల ఆత్మహత్య చేసుకున్న రైతు ఆ తర్వాత కరెంటు షాక్ తో మృతి చెందిన రైతు కుటుంబాలను పరామర్శిస్తారని తెలిపారు. అదేవిధంగా అక్రమ కేసులు ఎదుర్కొంటున్న తమ పార్టీ చింతకాని మండల అధ్యక్షులు పెండ్యాల పుల్లయ్య కుటుంబాన్ని కూడా ఆయన పరామర్శిస్తారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వెంకట వీరయ్య మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమలరాజు మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు అహంకారంతో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. డిప్యూటీ సీఎం సతీమణికి పోలీసులు కొందరు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పత్తి రైతుల పరిస్థితి దారుణంగా తయారైందని లగచర్ల బాధ్యతలపై జరుగుతున్న అక్రమ కేసుల వ్యవహారాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని వారు కోరారు.

## కుల గణన సక్రమంగా జరగాలి : ఆర్జేసి కృష్ణ

ఖమ్మం నవంబర్ 19, ప్రభాతవార్త:



అధికారులు బిసి ల కులగణను సక్రమం గా చేపట్టాలని సీనియర్ బి సి నాయకులు గుండాల కృష్ణ కోరారు. ఈమేరకు బీసీ కమిషన్ ఛైర్మన్ వెంకటేశ్వర రావు కు మంగళవారం వినతి పత్రం సమర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కులాల్లో కొంతమంది తీవ్ర ఇబ్బందులకు గురవతున్నారని,కుల గణన ను పూర్తి స్థాయిలో జరపాలని విజ్ఞప్తి చేశారు.బీసీ కులాల వారిని సమగ్ర సర్వే చేయించి వారికి రిజర్వేషన్లు కల్పించాలని కోరారు .ఈ కార్యక్రమం లో బీసీ సంఘం నాయకులు కూరాకుల నాగభూషణం,బొమ్మా రాజేశ్వర రావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో పర్యటించిన సింగరేణి అధికారులు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్19 ః



మణుగూరు మండలంలో ఏరియా సింగోణి అధికారులు మంగళవారం పర్య టించారు. ఈ పర్యటనలో భాగంగా మణుగూరు తహశీల్దార్ కార్యాలయంలో అభివృద్ధి పనులపై సమావేశం నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఆర్వోఆర్ ప్లాంటు, మరుగుదొడ్ల నిర్మాణం కోసం పరిశీలించారు. మణుగూరు మున్సిపాలిటీ కార్యాలయం, సురక్షాబస్టాండ్, ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఆర్వోఆర్ ప్లాంట్లు ఏర్పాటుచేయ నున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, మణుగూరుజడ్పీ పీవో శ్రీనివాసచారి, ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బాబుల్రాజ్, పర్యావరణ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నేడు ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాటకం

ఖమ్మం కల్చరల్ నవంబర్ 19, ప్రభాతవార్త

ఖమ్మం నగరంలో స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో బుధవారం సాయంత్రం 6 గంటలకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాటకం , సంఘం శరణం గచ్ఛామి ప్రదర్శన సజీవ పాత్రలతో అంబేద్కర్ నాటకం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు . ఆహ్వానం కమిటీ సభ్యులు డా.కె.జగదీష్ బాబు , డా.బి.బాబురత్నాకర్ , డా.ఏ.విమల , పల్లా కిరణ్ కుమార్ , కందుల ఉపేందర్ , అవుట.మధు లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారిచే , లక్షల విలువచేసే సౌండ్ మరియు లైటింగ్ టెక్నాలజీతో , ఈ నాటక ప్రదర్శన అత్యంత అద్భుతంగాఎంతో చైతన్య పరుస్తుందని , ప్రపంచం గుర్తించిన , మేధావిగా భారతదేశాన్ని నడిపించేందుకు కావలసిన రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మేధావి , ఆయన యొక్క ఆశయాలు , చరిత్ర ఉద్దేశం తెలియజేసే గొప్ప నాటక ప్రదర్శన అని అన్నారు .




# క్రీడా నైపుణ్యతతో విజేతలుగా నిలవాలి

**- మణుగూరు ఏరియాలో కంపెనీలెవల్ హాకీ టోర్నమెంటును ప్రారంభించిన జీఎం దుర్గం రామచందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్19 :*

సింగరేణి సంస్థ క్రీడలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని, క్రీడాకారులు క్రీడానైపుణ్యతతో విజేతలుగా నిలవాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియం నందు కంపెనీలెవల్ హాకీ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ప్రతిఒక్క క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. సింగరేణి ఉద్యోగ క్రీడాకారులందరూ కోలిండియాస్థాయిలో ప్రతిభ చూపి సింగరేణి కీర్తిని దశదిశలా చాటాలన్నారు. ఈ క్రీడాపోటీల్లో సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల నుంచి అధికసంఖ్యలో ఉద్యోగ క్రీడాకారులు




పాల్గొంటున్నారన్నారు. ఈ నెల 20న ఫైనల్ మ్యాచ్ జరుగుతుందని, గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీవైపీఎం పి.అవినాష్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, స్పోర్ట్స్ సూపర్వైజర్(కార్పోరేట్) పాసినెట్, జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అండ్ అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్‌వెస్లీ, అశోక్, శ్రీనివాస్, రమేష్, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్19 :*



రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు పట్టణంలోని తెలంగాణభవన్ నందు బీఆర్ఎస్‌పార్టీ మహిళా కార్యకర్తలతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్‌ప్రభుత్వం అమలుచేసేవరకు వదిలిపెట్టమన్నారు. ప్రతిగ్రామంలో కాంగ్రెస్‌పార్టీని ఎండగట్టాలన్నారు. కష్టపడి పార్టీ కోసం పనిచేసే ప్రతిఒక్కరికి పార్టీ పదవులు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో మణుగూరు మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు, పట్టణ కన్వీనర్ కుంటా లక్ష్మణ్, కోకన్వీనర్లు బొలిశెట్టినవీన్, నూకారపు రమేష్, మండల, పట్టణ నాయకులు వట్టం రాంబాబు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, ముద్దంగుల కృష్ణ, బోశెట్టి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్ల వేతనాలు పెంచాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయంకు ఆశావర్కర్ల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్19 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు మంగళవారం ఆశావర్కర్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి తమ వేతనాలు పెంచాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిద్యాభ్యాస పాఠశాలకు వితరణ

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్19 :*

మణుగూరు మండలంలోని శ్రీవిద్యాభ్యాస పాఠశాలకు మంగళవారం హైదరాబాద్‌కు చెందిన శ్రీనివాస మునుస్వామి రాధా అద్దంకి ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.2లక్షల విలువగల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ శరత్ అద్దంకి, సభ్యులు రమావత్ వెంకటేశ్వర్లు, ఉల్లెందులు సురేష్, జంపాల శ్రీనివాస్, దుర్గాల సుధాకర్, తూముల తరుణ్‌కుమార్, సింగరేణి సేవాసమితి సభ్యులు ఎస్డీ.నాసర్‌పాషు, పాఠశాల నిర్వాహకులు జగన్మోహన్‌రెడ్డి, రఘు, దీపక్ తదితరులు పాల్గొన్నారు.



## పేదరిక నిర్మూలనకు ఎన్నో పథకాలు

**- ఇందిరాగాంధీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్19 :*




పేదరిక నిర్మూలనకు ఇందిరాగాంధీ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. అన్నివర్గాల ప్రజల ఉన్నతికి కృషిచేసిన మహానాయకురాలు ఇందిరాగాంధీ అని ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. తొలుత ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పినపాక మండల అధ్యక్షులు గొడిశాల రామనాదం, కాటబోయిన నాగేశ్వరరావు, సామా శ్రీనివాసరెడ్డి, శివసైదులు, పాతూరి వెంకన్న, ఎస్.గట్టయ్యయాదవ్, కూచిపూడి బాబు, జి.కోటేశ్వరరావు, రహీంపాషా తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికుల వేతనాలు చెల్లించాలి

**- ఏఐటీయూసీ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ ఎంవీ.రామనర్సయ్య**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్19 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా మణుగూరుఓసీలో పనిచేస్తున్న షేల్‌పికింగ్ కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ మణుగూరు బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ ఎంవీ.రామనర్సయ్య అన్నారు. ఆయన మంగళవారం మణుగూరుఓసీ వద్ద జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 3నెలలుగా కాంట్రాక్టర్ షేల్‌పికింగ్ కార్మికులకు వేతనాలు చెల్లించడంలేదన్నారు. అనంతరం మేనేజర్ రాజేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదెర్ల సురేందర్, సాయిప్రకాష్‌చారి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి హెల్త్‌క్యాంప్

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్19 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి సేవాసమితి, వైద్యఆరోగ్యవిభాగం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరు మున్సిపాలిటీ నందు గాంధీనగర్‌లో హెల్త్‌క్యాంపు నిర్వహించారు. ఈ హెల్త్‌క్యాంపులో 115మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శేషగిరిరావు, వైద్యసిబ్బంది వి.భవానీ, రామారావు, నందిని, రవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శీతలపానీయం అనుకొని గడ్డిమందు తాగిన వృద్ధురాలు


*ప్రభాత వార్త పినపాక, నవంబర్ 19.*



మండల పరిధిలోని తోగ్గూడెం గ్రామానికి చెందిన బాడిశ ముత్తమ్మ శీతల పానీయం (థమ్స్) అనుకోని తెలియక బాటిల్ లో దాచిన గడ్డి మందును త్రాగింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం వ్యవసాయ అవసరం కోసం శీతల పానీయం సీసాలో గడ్డి మందును దాచగా విషయం తెలియక శీతల పానీయమనుకోని ముత్తమ్మ వద్దురాలు గడ్డి మందు సేవించగా గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే పినపాక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స అందించెందుకు మణుగూరులో గల వంద పడకల వైద్యశాలకు తరలించడం జరిగింది.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 107వ జయంతి

*అశ్వాపురం, నవంబర్ 19, ప్రభాతవార్త.*



విప్లవాత్మ కమైన సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన ధార్శని కురాలు దేశ సమైక్యత, సమగ్రతకై వీరోచితంగా పోరాడిన ధీరవనిత భారత దేశపు తొలిమహిళా ప్రధానమంత్రి, భారతరత్న ఇందిరా గాంధీ 107వ జయంతి వేడుకలను మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ శ్రేణుల సమన్వయంతో మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆత్మీయ నివాళులర్పించా రు. దేశానికి ఆమె చేసిన సేవలను గుర్తు చేశారు. మండల పార్టీ నాయకులు ఓరుగంటి రమేష్ బాబు, బేతం రామకృష్ణ, ఆవుల రవి, పి నరసింహారావు, భూతం వెంకన్న, ఎక్కటి సత్యనారాయణ రెడ్డి,మట్ట వీరభద్రారెడ్డి,సబ్బా పిచ్చయ్య, చెంచల రాము, కుంజ జాను, గొల్లపల్లి నరేష్ కుమార్, షారుక్ పాషా, అలిశెట్టి శ్రీను,తాటి రాంబాబు, గుర్రం చెన్నయ్య, బండారి వెంకటేశ్వర్లు, కోటి రమేష్, జానంపాటి నాగేశ్వరరావు,వల్లపోగు బాబు, గంగుల ఫకీరయ్య , బర్ల కిరణ్, బేతం బాబు, రాము, వీరన్న,కలేటి వీరయ్య, మద్ది సైదులు, మడిపల్లి బాబు, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఇంజనీర్ల బదిలీలకు అవకాశం కల్పించాలి

**- టీఎస్ పీఈఏ నాయకుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్19 :*

విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఇంజనీర్ల బదిలీలకు అవకాశం కల్పించాలని తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్(టీఎస్ పీఈఏ) బీటీపీఎస్ బ్రాంచి నాయకులు యాజమాన్యాన్ని కోరారు. అనంతరం బీటీపీఎస్ చీఫ్ ఇంజనీరు బి.బిచ్చన్నకు వినతిపత్రం అందజేశారు. బ్రాంచి సెక్రెటరీ ఎస్.శ్రీనివాసరెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి బి.రవిప్రసాద్, శ్రీకాంత్, వెంకటకృష్ణ, రాము, రమణ, రషీద్ అహ్మద్, అల్తాఫ్‌ఉన్నీసా తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ను విమర్శించే స్థాయా మీది



హరిప్రియ, గులాబీ పార్టీదేనని, 100 పడకల ఆసుపత్రి నుంచి డయాలసిస్ వరకు ఇలా చెప్పుకుంటూ పోతే నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనుల కొరకు దాదాపు రూ.1800 కోట్లతో చేశారని తెలిపారు.

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: బీఆర్ఎస్ ను విమర్శించే స్థాయా మీది , పదవి, హోదా గుర్తింపును అందించిన గులాబీ పార్టీని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ నాయకులకు లేదని బిఆర్ఎస్ నాయకులు సిలివేరు సత్యనారాయణ, లకవత్ దేవీలాల్ నాయక్, శీలం రమేష్, పరుచూరి వెంకటేశ్వర్లు, జబ్బార్ లు పేర్కొన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈరోజు తెలంగాణ భవన్ ను హేళన చేస్తున్నవారందరు ఒకప్పుడు అదే తెలంగాణ భవన్ లో అపాయింట్మెంట్ ల కోసం వేచి చూసిన రోజులు మరిచిపోయారా అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే హరిప్రియను విమర్శించే హక్కు ఎవరికీ లేదని, నేడు ఇల్లెందులో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి అసెంబ్లీలో కొట్లాడి నిధులు తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో హరిప్రియ నాయక్ తెచ్చిన అభివృద్ధి నిధులతోనే నేడు ఇల్లెందులో కొబ్బరికాయలు కొట్టి శిలాఫలకాలు వేసి శంకుస్థాపనలు చేస్తున్నారన్నారు. లగచర్లలో గిరిజనుల పట్ల జరిగిన అన్యాయాన్ని తెలంగాణ భవన్ లో హరిప్రియ నాయక్ ప్రశ్నిస్తే కాంగ్రెస్ పార్టీ వారు ఎందుకు హడలెత్తుతున్నారో అర్థం కావడం లేదని తెలిపారు. ఇల్లందు నియోజకవర్గంలో గెలిచిన ఏ ఎమ్మెల్యే నేటి వరకు అసెంబ్లీలో మాట్లాడిన చరిత్ర లేదని ఇల్లందు నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధి గురించి అసెంబ్లీలో మాట్లాడిన ఏకైక ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అన్నారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజలను ఇబ్బంది పెట్టడం కాకుండానే హైడ్రా పేరుతో హడలెత్తిస్తుందని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం తెస్తామంటూ మళ్లీ వెనుకటి రోజులు తీసుకొచ్చారని, ఇందిరమ్మ ఇళ్లకు గ్యారెంటీ ఏమో కానీ, ప్రజలు కష్టం చేసి కట్టుకున్న ఇళ్లకు గ్యారెంటీ లేకుండా పోయిందని ఆరోపించారు. ఇల్లందు నియోజకవర్గంలో కలగా మారిన బస్ డిపో కలనీ సాకారం చేసిన ఘనత హరిప్రియ, గులాబీ పార్టీదేనని, 100 పడకల ఆసుపత్రి నుంచి డయాలసిస్ వరకు ఇలా చెప్పుకుంటూ పోతే నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనుల కొరకు దాదాపు రూ.1800 కోట్లతో చేశారని తెలిపారు. ఇల్లందు నియోజకవర్గంలో ఈరోజుకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు సంవత్సర కాలం దగ్గరకు వస్తున్న కూడా నియోజకవర్గ కోసం కొట్లాడి తీసుకొచ్చింది ఒక రూపాయి కూడా లేదని విమర్శించారు. మరోమారు బిఆర్ఎస్ పార్టీ, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ను విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు అజ్మీర బావుసింగ్, నారపాక వసంతరావు, గిన్నారపు రాజేష్, సాతాల హరికృష్ణ, చాంద్ పాషా, మునిగంటి శివ, భూక్య సురేష్, పాలడుగు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఎఐటియుసి కృషి ఫలితంగా కార్మికులకు టైమ్ రేటెడ్ ప్రమోషన్లు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇల్లందు ఏరియాలో ఖాళీగా ఉన్న వివిధ డిజిగ్నేషన్స్ ను భర్తీ చేయాలని స్థానిక జనరల్ మేనేజర్ శ్రీ జాన్ ఆనంద్ గారి దృష్టికి పలుమార్లు విన్నవించడం మరియు లేఖలు రాయడం మూలానా టైమ్ రేటేడ్ ప్రమోషన్ ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుచున్నవి అని కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్ లు ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17న పంపు ఆపరేటర్ ప్రమోషన్ ఇంటర్వ్యూ నిర్వహించారు మరియు కోల్ షాంప్లింగ్, డంప్ మెన్ ట్రిప్ మెన్ ప్రమోషన్లకు ఇంటర్వ్యూ లు నిర్వహించడం జరుగుచున్నవి ఈ ప్రమోషన్లకు ప్రత్యేకంగా కల్పించిన ఇల్లందు జనరల్ మేనేజర్ శ్రీ జాన ఆనంద్,డివైజీఎం పర్సనల్ అధికారి శ్రీ మోహన్ రావు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రమోషన్ల విషయంలో ఎఐటియుసి కృషిని కార్మికులు గ్రహించ గలరని వారు విజ్ఞప్తిచేసారు

# ప్రభుత్వ వైద్యశాలలను బలోపేతం చేయాలి



గుండాల, ప్రభాతవార్త: ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేయాలని ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ఫీజుల దోపిడిని అరికట్టాలని ప్రగతిశీల యువజన సంఘం, ప్రగతిశీల మహిళా సంఘం, రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా మండలంలోని కొమరారం ప్రభుత్వ ప్రాథమిక హాస్పటల్ ను డి ఎం ఎం హెచ్ ఓ సందర్శించిన సందర్భంగా పి వై ఎల్ పి ఓ డబ్ల్యు భద్రాద్రి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పటల్ సమస్యలపై ఉద్యోగుల మందుల కొరతపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ అజయ్ మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ హాస్పిటల్స్ ముఖ్యంగా ఏజెన్సీ లో ఉన్న హాస్పిటల్స్ లో డాక్టర్స్ నర్సులు ల్యాబ్ టెక్నీషియన్స్ మరియు ఇతర సిబ్బంది కొరత వల్ల అలాగే రోగానికి సరిపోయే మందులు సరఫరా లేకపోవడం మూలాన ఏజెన్సీ లో ఉన్న పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేదవారికి ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షలా మారిందని అన్నారు. దీంతో ప్రైవేట్ హాస్పిటల్స్ కు వైద్యము నిమిత్తం వెళితే అధిక ఫీజుల భారంతో పేదలు నిరు పేదలుగా మారుతున్నారని ప్రైవేటు వైద్యం అవసరం లేని పరీక్షలు, ఆపరేషన్లు చేస్తూ ప్రజలను దోపిడీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. మరీ ముఖ్యంగా గుండాల, ఆల్లపల్లి లాంటి గిరిజన మండలాలలో డాక్టర్లు, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్స్ ఖాళీ పోస్టులు ఉన్నాయని . అరకొర ఉన్న సిబ్బంది సమయానికి రాకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. భద్రాద్రి జిల్లాలో ప్రభుత్వ హాస్పటల్స్ ను బలోపేతం చేయాలని మందుల కొరతను నివారించాలని ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేట్ రంగంలో వైద్యం ఖరీదైన సరుకుగా మారిందని ప్రైవేట్ హాస్పిటల్స్ అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని జిల్లా వైద్యాధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు సావిత్రి, ముత్తక్క పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు దేవా, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద నాయకులు కోటేష్ శంకర్, శాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనకు స్ఫూర్తి ఇందిరాగాంధీ



ఇల్లెందు, ప్రభాతవార్త : రాష్ట్రంలోని ప్రజాపాలనకు స్ఫూర్తి ఇందిరా గాంధీ అని ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ఇందిరానగర్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, జగదాంబ సెంటర్, గోవింద్ సెంటర్ లోని ఇందిరాగాంధీ విగ్రహాలు, చిత్రపటాలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ ఇందిరా గాంధీ దేశానికి అనేక సేవలు చేశారని కొనియాడారు. ఇందిరా పేదరిక నిర్మూలనకు కృషి చేసిందని, దేశం కోసం సర్వస్వం ధారపోసిన మహనీయురాలు ఇందిరా గాంధీ అన్నారు. రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయాకరణ, 20 సూత్రాల కార్యక్రమం వంటి విప్లవాత్మక నిర్ణయాలతో దేశ ప్రగతికి, పేదల అభ్యున్నతికి ఇందిరా గాంధీ ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఎదలపల్లి అనసూయ, ఐఎన్టియుసి ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు కొక్కు నాగేశ్వరరావు, వార రవి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, కమల్ కుమార్ కోరి, సుదర్శన్ కోరి, జాఫర్, ఉల్లింగ సతీష్, పెండ్యాల రాజు, మాలోత్ రాజేష్, పందిళ్ల వెంకటేశ్వర్లు, కౌశిక్, ఎర్రసంగి వెంకన్న, వచ్చా వెంకన్న, మహమ్మద్ అక్తర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వరూప, మాజీ సర్పంచ్ పాయం స్వాతి, నిర్మల, కమలమ్మ, చెంచమ్మ, అనితమ్మ, వీరు, రూప్సీ, సంగీత తదితరులు పాల్గొన్నారు.

## 24 గ్రౌండ్ వాకర్స్ నూతన కమిటీ ఎన్నిక

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: ఇల్లందు సింగరేణి రన్స్, గోల్స్, స్టేడియం వాకర్స్ సమావేశం మంగళవారం 24 గ్రౌండ్ లో బి.జనార్ధన్, ఉడుత ఐలయ్య అధ్యక్షతన జరిగింది. 8 మందితో నూతన కమిటీని షేక్ యాకుబ్ పాషా, బి జనార్ధన్, ఉడుత అయిలయ్య, కలవల రాజారాం, ప్రభునాథ్ యాదవ్, పాలెపు ఆనంద్,రాజు, చాట్ల గణపతి,నీ ఎన్నుకోవడం జరిగిందని వారు తెలియజేశారు. ఈ గ్రౌండ్లో ఇంకా సౌకర్యాలు కల్పించుకోవాల్సి నటువంటి అవసరం ఉందని వారన్నారు. ఈకార్యక్రమంలో బిక్షపతి, శంకర్ మహారాజ్, మధుకర్, రషీద్,మల్లేష్, రఫీ, రాజేందర్, కృష్ణ, సత్యం, సయ్యద్ కరీం, బత్తిని సత్యనారాయణ ప్రకాష్, కొడారి రాజేందర్, అశోక్ ప్రసాద్, సారయ్య, తదితరులు వాకర్స్ పాల్గొన్నారు.

## పోస్టుల భర్తీకి వ్రాతపరీక్షలు.

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: ఇల్లందు ఏరియా లోని సర్వే విభాగం నందు ఖాళీగా ఉన్న అసిస్టెంట్ చైన్ మెన్, చైన్ మెన్ పోస్టుల కొరకు దరఖాస్తులు చేసుకున్న ఉద్యోగులకు యస్ ఓ టూ జి.యం బొల్లం వెంకటేశ్వర్లు మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక ఎం.వి.టి.సి కార్యాలయం నందు వారి పోస్టు లకు తగిన వ్రాత, ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు. ఇల్లందు ఏరియా లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ చైన్ మెన్2, చైన్ మెన్2 పోస్టుల కొరకు నోటిఫికేషన్ విడుదల చేసి అర్హత ఉన్నవారి నుండి దరఖాస్తులు స్వీకరించి వారికి పరీక్షలు( వ్రాత, ప్రాక్టికల్) నిర్వహించారు. తెలిపారు. ఈకార్యక్రమంలో ఎజియం(ఐఇ)గిరిధర్ రావు, డీజీఎం పర్సనల్ జీవి మోహన్ రావు, డిజియం(సర్వే ) బాలాజీ నాయుడు, సర్వే అధికారి రవీందర్, ఎంవిటీసీ మేనేజర్ అంజిరెడ్డి, క్లర్క్ మోనిక ఉద్యోగులు పాల్గొన్నారు.

## చివరి గింజ వరకు ప్రభుత్వం కొంటుంది.. ఎమ్మెల్యే కోరం

ఇల్లెందు, నంబరు 19, ప్రభాతవార్త: రైతులు పండించిన వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వం కొంటుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య రైతులకు హామీ ఇచ్చారు. పల్లెవాడలో మంగళవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రాథమిక పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో రైతులు తమ వరి ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు. దళారులను నమ్మి మోసపోయి తక్కువ ధరకు అమ్ముకోవద్దని రైతులకు సూచించారు. వరి ధాన్యాన్ని రైతులు ఆరబెట్టుకొని కేంద్రాలకు తీసుకొచ్చి మద్దతు ధరను పొందాలన్నారు. ప్రతిపక్షాలు కుట్రపూరితంగా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని ,వాటిని నమ్మి మోసపోవద్దన్నారు. రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అందిస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఇప్పటికే నెరవేరుస్తున్నదని గ్రహించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని, గతంలో పరిపాలించిన రాజశేఖర్ రెడ్డి రైతుల కోసం అనేక పథకాలను అమలు చేసిన విషయం తెలిసిందే అన్నారు. పంటలకు మద్దతు ధరతో పాటు ఉచిత విద్యుత్ అందించడన్నారు. రైతుల కోసం అనేక ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిందన్నారు. రానున్న కాలంలో రైతులకు రైతు భరోసా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు రామకృష్ణ, పోలేపల్లి నాగేశ్వరరావు, ఏఎంసి చైర్మన్ బానోతు రాంబాబు, డైరెక్టర్ జనగం కోటేశ్వరరావురావు, కాంగ్రెస్ నాయకులు పులిగండ్ల మాధవరావు, తాటి బిక్షం, కిన్నెర నరసయ్య, చుక్కమ్మ, కౌసల్య, జిల్లా సాకార అధికారి ఖుర్షీద్ , ఏవో సతీష్, సందీప్, పాలకవర్గ సభ్యులు తదితరులు ఉన్నారు

## రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కోరం

టేకులపల్లి, ప్రభాతవార్త: మండలంలో కోయగూడెం ఓసీ వైపు వెళ్లే రహదారి దాసుతండా, రేగులంఢా గ్రామాల్లో రోడ్డు మరమ్మత్తుల పనులను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం పరిశీలించారు. కోయగూడెం ఉపరితలగని వెళ్లే బొగ్గు లారీల వల్ల దాసుతండా, రేగులతండా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో పలుమార్లు బొగ్గు లారీలను ఆపి ధర్నా నిర్వహించారు. దీంతో రోడ్డు మరమ్మత్తులను పనులను చేపట్టారు. త్వరలోనే బీటీ రోడ్డు నిర్మాణం, డివైడర్ పనులను చేపట్టనున్నట్లు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు.

# కొండరెడ్ల సంక్షేమానికి అన్ని విధాల సహకారాలు అందిస్తాం

**గవర్నర్ దత్తత గ్రామాల సందర్శనలో**

**భద్రాచలం ఐటిడిఎ పిఓ రాహుల్**





*అశ్వారావుపేట రూరల్/ అర్బన్, నవంబర్ 19 (ప్రభాతవార్త:)*

బాహ్య ప్రపంచానికి కొండ కోనల్లో నివసిస్తున్న కొండరెడ్ల గిరిజనుల సంక్షేమానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. మంగళవారం దమ్మపేట, అశ్వారావుపేట మండలాలలోని కొండ రెడ్ల గిరిజన గ్రామాలలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ముందుగా పూసుకుంట గ్రామం లోని కొండరేడ్ల గిరిజన గ్రామాన్ని ఆయన సందర్శించి గ్రామంలో ఉన్న సమస్యలను వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అశ్వారావుపేట మండలం గోగులపూడి గ్రామానికి సందర్శించి గ్రామంలోని కొండరెడ్ల గిరిజనులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రూ.15 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టిన కమ్యూనిటీ హాల్‌లో బ్యాంబోతో కళాఖండాలు తయారు చేయడం చాలా బాగున్నాయి అని, బ్యాంబోతో కళాఖండాలు శిక్షణ ఎక్కడ తీసుకున్నారు అని కొండ రేట్లు గిరిజనులను అడిగి తెలుసుకుని, జనాలకు మీరు తయారు చేసే కళాఖండాలు ఆకర్షించే విధంగా ఉండాలని మీరు తయారు చేసిన కళాఖండాలకు తప్పనిసరిగా ఐటీడీఏ ద్వారా మార్కెట్ సౌకర్యం కల్పిస్తానని ఆయన వారికి భరోసా ఇచ్చారు. ఇంకా గ్రామంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కొందరేడ్ల గిరిజనులను అడిగి పొలాలకు కరెంట్ సౌకర్యం సరిగా లేదని, 38 మంది గిరిజన కుటుంబాలు చాలా కాలం నుంచి జీవిస్తున్నామని కానీ 20 కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించారు కానీ అవి శిథిలావస్థకు చేరుకున్నాయని, మాకు తప్పనిసరిగా పక్కా ఇండ్లు కట్టించాలని కోరారు. అలాగే పంట పొలాలకు కరెంటు సౌకర్యం కల్పించాలని పిఓ దృష్టికి తీసుకొని రాగా, తప్పనిసరిగా సర్వే చేయించి త్వరితగతిన కరెంటు సౌకర్యము, పక్కా ఇండ్లు కట్టిస్తానని, మీకేమైనా సమస్యలు ఉంటే వెంటనే నా దృష్టికి తీసుకొని రావాలని, చదువుకున్న యువతీ యువకులు ఖాళీగా ఉండకుండా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి స్వయం ఉపాధితో జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఎం ఎస్ ఎం ఈ యూనిట్ ద్వారా సబ్సిడీపై రుణాలు అందిస్తామని, మీకు ఇష్టమైన చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకొని మీరు జీవించడమే కాక పదిమందికి ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఏపీవో పవర్ ఏఈ మునీర్ పాషా, మరియు తహశీల్దార్‌లు, ఎంపిడిఓలు పంచాయతీ సెక్రెటరీలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు పార్టీ బెటాలియన్ దళసభ్యుడి లొంగుబాటు

*కొత్తగూడెం క్రైం, నవంబర్ 19 - ప్రభాతవార్త:*

నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ బెటాలియన్ దళసభ్యుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు, సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ పోలీసుల సంయుక్త కృషితో చత్తీస్గడ్ రాష్ట్రానికి చెందిన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ బెటాలియన్ దళసభ్యుడు అధికారుల ఎదుట లొంగిపోవడం జరిగింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా పామేడు జీలోరుగడ్డ గ్రామానికి చెందిన మడివి అయిత అలియాస్ మంగు 2020 జూన్ నెలలో చత్తీస్గడ్ రాష్ట్రానికి చెందిన హిడ్మా నాయకత్వంలోని ఫస్ట్ బెటాలియన్లో దళసభ్యుడిగా భర్తీ కాబడి, నేటి వరకు అదే దళంలో పనిచేస్తూ ఉన్నాడు. మావోయిస్టు పార్టీ బెటాలియన్ నాయకులు ఆదేశాల ప్రకారం ఇతర దళసభ్యులతో కలిసి చత్తీస్గడ్ రాష్ట్రంలో జరిగిన పలు విధ్వంసకర సంఘటనల్లో పాల్గొన్నాడు.



ఇటీవల బీజాపూర్ జిల్లాలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సీఆర్‌పీఎఫ్ క్యాంపులు ఏర్పాటు చేస్తుండటంతో మావోయిస్టు పార్టీని వీడి పోలీసుల ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోవాలని నిర్ణయించుకున్నాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయూత కార్యక్రమంలో భాగంగా అనేకమంది మావోయిస్టు పార్టీ నాయకులు దళ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయి స్వేచ్ఛగా జీవిస్తుండటం పట్ల ఇతను సంతృప్తి చెంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది. లొంగిపోయిన దళసభ్యుడిపై లక్ష రూపాయల రివార్డు కలదు. నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన నాయకులు మరియు సభ్యులు ఆయుధాలను వీడి ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల హక్కుల తరపున పోరాడాలని కోరుతున్నాము. కావున పోలీసుల ఎదుట లొంగిపోయి సాధారణ జీవితం గడపాలనుకునేవారు తమ బంధుమిత్రుల ద్వారా గానీ, స్థానిక పోలీసు అధికారుల ద్వారా గానీ, స్వయంగా జిల్లా ఎస్పీ ఎదుట గానీ లొంగిపోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని రకాల ప్రతి ఫలాలను అందించి వారికి పునరావాసాన్ని కల్పిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము.

# నేరాలను నియంత్రణ, ఛేదించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**- నూతనంగా ఏర్పాటు చేసిన సీసి కెమెరాలను**

**ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



*పాల్వంచ టౌన్, ప్రభాతవార్త:*

జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు మంగళవారం పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ను సందర్శించారు. ఇందులో భాగంగా పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన 43 సీసీ కెమెరాలను అనుసంధానం చేస్తూ ఏర్పాటు చేసిన కంట్రోల్ సెంటర్ ను ప్రారంభించారు. నేరాలను నియంత్రించడంలో మరియు నేరాలు



ఛేదించడంలో సీసీ కెమెరాలు పాత్ర కీలకమని అన్నారు. జిల్లాలో ఇప్పటికే సీసీ కెమెరాలు సహాయంతో చాలా నేరాలను ఛేదించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలియజేసారు. అనంతరం పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి అక్కడ నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వివిధ రకాల సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు అండగా ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, సమస్యాత్మక వ్యక్తులు మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు మరియు సిబ్బంది సమస్యల గురించి అడిగి తెలుసుకుని వాటి పరిష్కారాన్ని కృషి చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, సీఐ వినయ్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎస్ఐలు సుమన్, రాఘవయ్య, జీవన్ రాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**


## క్రీడా మైదానం మంజూరు పట్ల హర్షం



*దమ్మపేట రూరల్ ,నవంబర్ 19 ప్రభాతవార్త :*

మండల పరిదిలోని అంకంపాలెం ఆశ్రమ పాఠశాల కు క్రీడా మైధానం మంజూరు పట్ల యువకులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ చొరవతీసుకొని ఈ మైధానాన్ని అప్పగించారు. ఆశ్రమ పాఠశాలలో ఎందరో విద్యార్థులు ఇటీవల జరిగిన అనేక క్రీడా పోటీలలో పాల్గొని విజయం సాదించిన సంగతి ఎం.ఎల్.ఏ తెలుసుకొని మైధానాన్ని కేటాయించిన ట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. స్థానికంగా ఉన్న కాకా రమేష్ తన సహచర మిత్రబృందంతో మైధానాన్ని శుబ్రపరచడంలో సహకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద , ఫీజికల్ డైరెక్టర్ వెంకన్న ,పిఇటి నాగమణి ,స్థానిక కాంగ్రెస్ నాయకులు వాడే వెంకట్రావు , పెనుబల్లి రమేష్ బాబు ,కాక ప్రసాద్ ,యువ నాయకులు కాక రమేష్ , కూరం నాగేష్ , కొండ్రు సాయి , నందిగాం గౌతమ్, కూరం సతీష్ , జయంత్ , వెంకటేష్ ,అర్జున్ తదితరులు పాల్గొన్నారు..

## రైతులు భూసార పెంపుదలకు కృషిచేయాలి



*దమ్మపేట, నవంబర్ 19 ప్రభాతవార్త:*

రైతులు భూసార పెంపుదలకు కృషిచేయాలని మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని గండుగులపల్లి రైతు వేదిక వద్ద రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శీలం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రైతు నేస్తం ప్రోగ్రాం ద్వారా గౌరవ వ్యవసాయ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు రైతులకు పలు సూచనలు చేశారు అని అన్నారు. ఈ సూచనల మేరకు రైతులు తమ యొక్క వరి పొలాల్లో వరి పంట అనంతరం పొలంలో ఉన్న గడ్డిని కాల్చివేయడం ద్వారా వాతావరణ కాలుష్యం ఏర్పడటమే కాకుండా నేలపై ఉండే సారవంతమైన భూమి పాడవుతుందని తెలిపారు. ఈ గడ్డిని నేలలో కలియ దున్నినట్లయితే నేల సారం పెరుగుతుందని, నేలలో కర్బన నత్రజని నిష్పత్తులు ఎక్కువ అవడం వల్ల పంటకు నత్రజని లభ్యత పెరుగుతుందని తెలిపారు. కాబట్టి పంటకు సిఫార్సు చేసిన నత్రజనికి 25 అధిక నత్రజని వాడవలసి ఉంటుంది. ఈ ప్రక్రియ వల్ల దీర్ఘకాలంలో నేలలో సేంద్రియ కరబ్బనం 14 శాతం నుంచి 25 పెరుగుతుందని తెలిపారు. వ్యవసాయ యంత్రాలైనటువంటి బేలర్లను ఉపయోగించి గడ్డిని చుట్టలుగా చుట్టి మనకు అవసరం ఉన్న ప్రాంతానికి తరలించవచ్చన్నారు. కావున రైతులందరూ తమ వరి పంట అయిపోయిన తర్వాత పంట లోని గడ్డిని కాల్చకుండా పై సూచనలు పాటించవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు తగరం అను బాబు, ఓబులం వినోద్, మేకల దీప్తి, దొడ్డకుల కేశవరావు, రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రైనేజీలను శుభ్రం చేసిన పంచాయతీ సిబ్బంది

## వార్త ప్రభావం

కారేపల్లి నవంబర్ 19 ప్రభాతవార్త˘ పడకేసిన పారిశుధ్యం పట్టించుకోని పంచాయతీ" అనే శీర్షికతో 19వ తేదీన ప్రచురితమైన కథనానికి స్పందించిన గ్రామపంచాయతీ సిబ్బంది మంగళవారం గ్రామంలో డ్రైనేజీలను శుభ్రం చేయడంతో పాటు రహదారుల ప్రక్కన పారిశుధ్యాన్ని తొలగించారు. సింగరేణి మండలంలో మేజర్ గ్రామపంచాయతీ అయినా భాగ్యనగర్ తండా గ్రామంలో పారిశుధ్యం అధ్వాన్నంగా మారడంతో రహదారి మార్గాలపై చెత్తాచెదారం దర్శనమిస్తున్నాయి. ఇకపోతే గ్రామపంచాయతీ



కార్యాలయం ఎదుటి డ్రైనేజీ కాలువ లో పూడిక చేరుకొని మురికి నీరుతో దుర్వాసన వెదజల్లుతూ ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని వార్త ప్రచురించారు కాగా మండల పంచాయతీ అధికారి రవీంద్ర ప్రసాద్ స్పందించి సంబంధిత పంచాయతీ కార్యదర్శిని ఆదేశించడంతో మంగళవారం ఉదయం గ్రామంలో సైడ్ డ్రైన్ల లో చేరిన పూడికను పంచాయతీ సిబ్బంది తొలగించారు. అదేవిధంగా పంచాయతీ ట్రాక్టర్ ద్వారా రహదారి మార్గంపై ఉన్న చెత్త చెదారాన్ని డంపింగ్ యార్డుకు తరలించారు. ఈ విషయమై ఎంపీ ఓ వివరణ ఇస్తూ విధుల నిర్వహణలో కార్యదర్శులు పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. పంచాయతీల్లో పారిశుధ్యం డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామపంచాయతీలలో నీటి సమస్యల తలెత్తకుండా పంచాయితీ కార్యదర్శులు ప్రతిరోజు పర్యవేక్షించాలని సూచించారు .




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# అణు భద్రతను తీసుకొచ్చిన దీరవనిత ఇందిర

˘కారేపల్లి నవంబర్ 19 ప్రభాతవార్త

భారత దేశ రక్షణ కోసం అణు భద్రతను తీసుకువచ్చిన దీరవలిత స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీ అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ అన్నారు. ఇందిరాగాంధీ 107వ జయంతి వేడుకలు మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నేతలు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ అన్నారు. ఆమె దేశం కోసం ప్రజల



సౌకర్యార్థం 1969 లో బ్యాంకులను జాతీయకరణ చేసి జాతికి అంకితం చేశారన్నారు. అదేవిధంగా జాతీయ ఆహార భద్రత ను తీసుకువచ్చిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. గరీబ్ హఠావో అను నినాదంతో ముందుకు . వెళ్లారన్నారు. దేశం కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమైనవి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, టౌన్ ప్రెసిడెంట్ పొలగాని శ్రీను, జిల్లా వాణిజ్య ఉపాధ్యక్షులు సురేందర్ మనియార్, మైనార్టీ సెల్ అధ్యక్షులు తాజుద్దీన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీర ప్రతాప్ టోనీ, కిసాన్ సెల్ అధ్యక్షులు కడియాల సుధాకర్, మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండి హనీఫ్, మండల నాయకులు శంషుద్దీన్, బాబు, ఎండి యాకూబ్ అలీ, ఆదర్ల రాములు, తగర శ్రీను, వీరన్న, శంకర్, మల్లేష్ మరియు తదితరులు పాల్గొన్నారు

## పల్లె దవాఖానా లు సందర్శించిన మండల వైద్యాధికారి

కారేపల్లి: నవంబర్ 19 ప్రభాతవార్త

సింగరేణి మండలంలోమాణిక్యారం, కోమట్ల గూడెం పల్లె దవాఖానాలను మండల వైద్యాధికారి భూక్యా సురేష్ మంగళవారం సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. 20 మంది గర్భిణీ స్త్రీలను పరీక్షించి, వారికి మందులు అందజేశారు సరైన పోషకాహారం తీసుకోవాలని, అప్పుడే శిశువు ఎదుగుదల ఆరోగ్యవంతంగా ఉంటుందని సూచించారు అలాగే ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలతో మర్యాదగా మాట్లాడాలని, వారికి మంచి ఆరోగ్య సేవలు అందించాలని, పలు సలహాలను వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సరస్వతి, పీహెచ్ఎన్ కమలా గ్రేస్, ఎల్ ఎం హెచ్ పి ఎ. సంధ్య, ప్రబంధ, సెకండ్ ఏఎన్ఎంలు కల్పన, విజయకుమారి, ఆశ కార్యకర్తలు నాగరత్నం, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో ఘనంగా ఝాన్సీ లక్ష్మీబాయి ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

కారేపల్లి నవంబర్ 19 ప్రభాతవార్త

సింగరేణి మండలం రేలకాయలపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నంత పాఠశాల నందు భారతదేశ తొలి మహిళ ప్రధాని ఇందిరా గాంధీ మరియు స్వతంత్ర సమరయోధురాలు ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పోలీసులు ఉపాధ్యాయులు మాట్లాడుతూ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా మణికర్లిక ఝాన్సీ లక్ష్మీబాయి పోరాటం చేసి తన ప్రాణాలను త్యాగం చేశారు అదేవిధంగా ఇందిరాగాంధీ పేదవారి కోసం ముఖ్యంగా గిరిజనుల కోసం గరీబి హఠావో అనే వినాదంలో పేదరిక నిర్మాలన కై పాటుపడ్డారన్నారు వారి త్యాగఫలాను గుర్తించి వారి ఆశయ సాధనకే ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి డి బిక్షం డిప్యూటీ వార్డెన్ బి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు బి వెంకటేష్ ఎం రాంబాబు డి వీరన్న సిహెచ్ వెంకటేశ్వర్లు జీ వీరన్న ఎం శివ డి తార పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## గవర్నమెంట్ స్కూల్‌కు రూ.10వేలు గల స్పోర్ట్స్ కిట్ వితరణ



వైరా, నవంబర్19,ప్రభాతవార్త:

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ ఆధ్వరనయంలో వైరా గవర్నమెంట్ హైస్కూల్ నందు రూ.10వేలు విలువ గల స్పోర్ట్స్ కిట్‌ను లయన్ మదన్‌మోహన్ రేపాల ఆర్థిక హాయంతో అందించారు. 8,9,10 తరగతుల విద్యార్థులకు యూత్ ఎంపవర్మెంట్ క్లాస్‌ని మదన్‌మోహన్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జీఎస్‌టి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, డిజెఎస్ లగడపాటి ప్రభాకర్‌రావు, ఆర్‌సి డిపిసి.రావు, జెడ్‌సి వుంద్రు వరలక్ష్మి, జెడ్‌సి పెనుగొండ ఉపేంద్ర, గంగవరపు కిషన్, సెక్రటరీ జాలా పుల్లారావు, ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ, సూర్యదేవర శ్రీధర్, జాలా మహాలక్ష్మి, మరికంటి రామ్‌గోపాల్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం మద్దతు ధరలు కల్పించాలి...



కామేపల్లి,నవంబర్ 19, ప్రభాతవార్త :

రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు మద్దతు ధరలు కల్పించి ఆదుకోవాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కమిటీ నాయకులు భూక్యా శివ నాయక్, బానోత్ రాంజీనాయక్, అజ్మీర అశోక్ నాయక్‌లు మంగళవారం డిమాండ్ చేశారు. ఈ మేరకు కామేపల్లి తహశీల్దార్ సీహెచ్ సుధాకర్‌కు వినతిప్రతం అందజేశారు. అనంతరం పత్తి క్వింటాకు రూ. 10వేలు, వరి క్వింటాకు రూ. 4వేలు ఇవ్వాలన్నారు. రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియను చేపట్టాలని కోరారు. మిరప, మొక్కజొన్న తదితర పంటలకు కూడా మద్దతు ధరలు చెల్లించాలని కోరారు. ప్రభుత్వం ఎన్నికల ముందు అనంతరం చేసిన వాగ్దానాలు అమలు చేసి చిత్తశుద్దిని చాటుకోవాలని కోరారు.

## నాటు సారా స్థావరాలపై టాస్క్ ఫోర్స్ దాడులు

కారేపల్లి నవంబర్ 19 ప్రభాతవార్త

జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సిఐ బి కరుణ శ్రీ ఆధ్వర్యంలో సింగరేణి మండలం లోని పలు గ్రామాలలో నాటు సారా స్థావరాలపై జిల్లా ప్రొహిబిషన్ టాస్క్ ఫోర్స్ సీఐ కరుణ శ్రీ ఆధ్వర్యంలో మంగళవారం దాడులు జరిగాయి. ఈ దాడులలో మంగలి తండా కు సంబంధించిన ఇద్దరు వ్యక్తుల వద్ద నుండి 6 లీటర్ల నాటు సారాయి, 05 కేజీల బెల్లం,02 కేజీల పట్టిక స్వాధీన పరుచుకొని 250 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు .ఖి నాటు సారాయి తయారు చేస్తున్న, విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేస్తామని తదుపరి విచారణ నిమిత్తం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సింగరేణి కు తరలించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో టాస్క్ ఫోర్స్ ఎస్సై సరిత హెడ్ కానిస్టేబుల్స్ మధుసూదన్, వలరాజు నాగేశ్వరరావు రాణా ప్రతాప్ ,విశ్వనాథం, నరేష్ నిర్మల పాల్గొన్నారు.

# సమగ్రసర్వే పకడ్బందీగా నిర్వహించాలి..

## బీసీ కమిషన్ చైర్మన్ జీ నిరంజన్ కూసుమంచిలో సర్వే పత్రాలు తనిఖీ చేసిన బీసీ కమిషన్ సభ్యులు

కూసుమంచి, నవంబర్ 19 (ప్రభాతవార్త) :

సమగ్ర ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలని బీసీ కమిషన్ చైర్మన్ జీ నిరంజన్ అన్నారు. మంగళవారం బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు కూసుమంచి మండల పరిషత్‌లో సర్వే పత్రాలను తనిఖీ చేశారు. సర్వే పత్రాల ఆన్‌లైన్ ఏర్పాట్లు ఎలా చేస్తున్నారని ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డిని వవారు అడిగి వివరాలు సేకరించారు. సర్వే సాధ్యమైనంత తొందరగా పూర్తి చేయాలని కోరారు. సర్వే పూర్తయిన పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ చైర్మన్‌తోపాటు సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు, జీ సతీష్‌కుమార్, తహసీల్దార్ కరుణశ్రీ, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీవో రాంచందర్‌రావు, ఎస్సై నాగరాజు, పలు పంచాయతీల కార్యదర్శులు,



ఎన్యూమరేటర్లు, ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మహాపడి పూజ

*కల్లూరు, నవంబర్ 19, ప్రభాతవార్త*

మండల పరిధిలోని గోకవరం (ఎర్ర బంజర) గ్రామంలో అయ్యప్పస్వాముల మహాపడి పూజ కార్యక్రమం ఉంటుందని గురుస్వామి గుమ్మడి రామారావు తెలిపారు. గురుస్వామి గుమ్మడి రామారావు గృహంనందు జరిగే 18వ మహా పడిపూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా, భజన బృందంతో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇదే ఆహ్వానంగా భావించి అయ్యప్పస్వాములు అధిక సంఖ్యలో మహా పడిపూజ కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన కోరారు.

# ఐకెపి సెంటర్‌ను సందర్శించిన డిపిఎం దర్గయ్య



*కల్లూరు, నవంబర్ 19, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామ శివాలయం వద్ద ఐకెపి డిఆర్‌డిఏ మల్లికా గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ దర్గయ్య సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కమిటి వారికి గన్ని సంచులు గురించి రైతులకు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, కాటా వేయాలని, చిరిగిపోయిన గన్ని సంచులు కేంద్రాలకు పంపించకుండా కొత్త గన్ని సంచులు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రంలో పి. రామలక్ష్మి, బుర్రి లక్ష్మి, నున్నా రజని, వాసిని భద్రమ్మ, రైతులు అబ్బూరి శ్రీనివాసరావు, చిత్తూరు రామారావు, గంగవరపు రాంబాబు, కిష్టంశెట్టి రవి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా సీసీఐ ద్వారా నాలుగు వేల మెట్రిక్ టన్నుల పత్తి కొనుగోళ్ళు

**- నాలుగు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ**

**- జిల్లా మార్కెటింగ్ జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఎ. అలీ వెల్లడి**



*తల్లాడ, నవంబర్ 19, ప్రభాతవార్త*

ఖమ్మం జిల్లాలో సీసీఐ ద్వారా ఇప్పటివరకు నాలుగు వేల మెట్రిక్ టన్నుల పత్తి కొనుగోలు చేసినట్లు జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఎ. అలీ వెల్లడించారు. మంగళవారం తల్లాడలో సీసీఐ ద్వారా కొనుగోలు చేస్తున్న సెంటర్‌ను పరిశీలించిన అనంతరం స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో నేలకొండపల్లి, మద్దులపల్లి, ఖమ్మం, తల్లాడ, మధిరతో పాటు మరో నాలుగు కేంద్రాల్లో ప్రభుత్వం నిర్దేశించిన తేమ శాతంతో కొనుగోలు కేంద్రానికి తరలిస్తే మద్దతు ధర లభిస్తుందని, రైతులు పరదాల ద్వారా తీసుకువస్తే తేమ శాతం నిఖచ్చిగా వస్తుందని, అదే బస్తాల్లో కుక్కి తీసుకువస్తే తేమ శాతం సక్రమంగా రాదని గుర్తు చేశారు. సీసీఐ ద్వారా కొనుగోలు చేసిన పత్తికి నాలుగు రోజుల్లో రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయని, ఇప్పటివరకు 50 శాతం రైతుల ఖాతాల్లో జమ అయినట్లు తెలిపారు. ఈ ఏడాది సీసీఐ కేంద్రాలను ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని గుర్తు చేశారు. సీసీఐలో దళారుల హవా కొనసాగుతుందని వస్తున్న ఆరోపణలను డిఎంఓ తీవ్రంగా ఖండించారు. సీసీఐ కేంద్రాల్లో దళారుల రాజ్యం నడుస్తున్నట్లు వస్తున్న ఆరోపణలను డిఎంఓ ఖండిస్తూ రైతుల పట్టాదార్ పాస్‌పుస్తకాలుంటేనే కొనుగోలు చేయడం జరుగుతుందని, ఆ డబ్బులు కూడా రైతుల ఖాతాల్లోనే జమ అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటి సెక్రటరీ మోసిన్ సుల్తానా, అసిస్టెంట్ సెక్రటరీ వాసాల వెంకటేశ్వర్లు, సిబ్బంది భూషణం తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన వర్కర్ల పెండింగ్ బిల్లులు చెల్లించండి

*సత్తుపల్లి నవంబర్ 19 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వంట చేస్తున్న కార్మికులకు గత కొన్ని నెలల నుంచి రావాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డికి మధ్యాహ్నం భోజనం వర్కర్స్ రాష్ట్ర నాయకులు నిమ్మటూరు రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ఆయనను కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రం అందించడం జరిగింది అసలే చాలీసాలని వేతనాలతో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు దాదాపు పది నెలలు పైగా రావాల్సిన పెండింగ్ బిల్లులు ప్రభుత్వం కాలంలో విడుదల చేయకపోవటం వల్ల మధ్యాహ్న కార్మికులు నాన అవస్థలు పడాల్సి వస్తుందని రామకృష్ణ ఎంపీ ముందు ఆవేదన వ్యక్తం చేశారు మధ్యాహ్నం భోజనం వర్కర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నా వంతు మీకు న్యాయం చేస్తానని ఎంపీ రఘురాం రెడ్డి వారికి హామీ ఇచ్చా రూ ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సిజిల్లా కమిటీ సభ్యులు తెలగారపు రామారావు మధ్యాహ్నం భోజనం వర్కర్ సీనియర్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ రహీం మున్నీసా జరీనా శ్రీలక్ష్మి దేవి సత్యవత పూసి సీత సక్కుబాయి ఆర్ పీత జి రాజ్యలక్ష్మి రమణ జే సీత తదితరులు పాల్గొన్నారు

# చైతన్య స్కూల్ బస్సు సీజ్

*సత్తుపల్లి నవంబర్ 19 ప్రభాత్ వార్త*



సత్తుపల్లి పట్టణంలో పర్మిట్ లేకుండా తిరుగుతున్న శ్రీ చైతన్య స్కూల్ బస్సును సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు మంగళవారం వాహన తనికిల్లో భాగంగా ఈ బస్సు పట్టుబడింది వివరాల్లోకి వెళితే సత్తుపల్లి పట్టణంలో సత్తుపల్లి విద్యాలయం పేరుతో నడిచేటటువంటి ప్రైవేట్ స్కూలు స్థానే శ్రీ చైతన్య స్కూల్ పేరిట అదే ప్రాంతంలో పాఠశాల కొనసాగుతోంది శ్రీ చైతన్య స్కూలు పేరుతో పర్మిషన్ లేకపోయినప్పటికీ ఈ స్కూల్ ను రద్దు చేయాలని స్థానిక ప్రైవేటు స్కూలు యజమాన్యాలు విద్యార్థి సంఘాలువారు ఆందోళన చేసి ఉన్నతాధికారులకు కూడా గతంలో ఫిర్యాదు చేయడం జరిగింది. అయినప్పటికీ ఈ పాఠశాల యధావిధిగా శ్రీ చైతన్య స్కూల్ పేరిట కొనసాగటం ఈ ప్రాంతంలోని ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థి సంఘాలు గతంలో రద్దు చేయాలని ఆందోళన చేసిన ఫలితం లేకుండా పోయిందిశ్రీ చైతన్య స్కూల్ పేరుట అనుమతి లేకపోవడం కాకుండా ఈ పాఠశాలలోని విద్యార్థులను రూట్ పర్మిట్ లేకుండా బస్సులో గ్రామాలకు తిప్పుతున్న విషయాన్ని బ్రేక్ ఇన్స్పెక్టర్ మంగళవారం వాహన తనిఖీల్లో పట్టుబట్టంతో ఈ బస్సును స్వాధీనం చేసుకొని సి జె చేసి కేసు నమోదు చేసి బస్సును ఆర్టీసీ డిపోలో బ్రేక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు స్వాధీనం చేశారు పిల్లల్ని తీసుకువచ్చే ప్రతి పాఠశాల బస్సు ఇదిగా బస్కు రెండువైపులా ఆయా పాఠశాల పేరు కంపల్సరిగా రాయాల్సి ఉంటుంది ఈరోజు పట్టుబడ్డ ఈ బస్సు కనీసం ఏ పాఠశాల బస్సు అనే వివరాలు లేకుండా ఉండటం పట్ల ఈ బస్సు విధానాన్ని చూసి పలువురు విద్యార్థి సంఘాలుఆశ్చర్యం వ్యక్తం చేశారు

# ఇందిరా గాంధి జయంతి వేడుకలు

*కల్లూరు, నవంబర్ 19, ప్రభాతవార్త*



తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ ఆదేశాల మేరకు కల్లూరు మెయిన్ సెంటర్ నందు కల్లూరు మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఇజ్జగాని శ్రీలత ఆధ్వర్యంలో భారతదేశపు మొట్టమొదటి మహిళా ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరాగాంధి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ ప్రధానిగా ఇందిరాగాంధి మన దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సంఘ అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి, ఎలమరెడ్డి వెంకట్రామిరెడ్డి, గోసు వెంకట కృష్ణ, గొల్ల చిన్న వీరయ్య, గుండ్ల సుక్కులు, బానోతు రావిజ తదితరులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

# నేడు అయ్యప్ప ఆలయంలో మహా పడిపూజ

*సత్తుపల్లి నవంబర్ 19 ప్రభాత వార్త*



సత్తుపల్లి పట్టణ శివారు జేవిఆర్ పార్కు సమీపంలో ఏం చేసియున్న శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయంలో మున్సిపల్ చైర్మన్ కుసం పూడి మహేష్ (కన్నె స్వామి) ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం 6:30 గంటలకు మహాపడి పూజ కార్యక్రమం నిర్వహించి తలపెట్టారు మున్సిపల్ చైర్మన్ కె మహేష్ తొలిసారిగా (కన్నె స్వామి) మాలధారణ వేసుకుని అత్యంత నియమ నిష్ఠలతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అయ్యప్ప స్వామి ఇష్టమైన బుధవారం నాడు మహా పడిపూజ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఈ కార్యక్రమానికి కేరళ కు చెందిన శ్రీ బ్రహ్మశ్రీ ఎస్ చంద్రమోళి గురు స్వామి ఆశీస్సులతో వారి కుమారులు మేలు తంత్రి బ్రహ్మశ్రీ చంద్రమోళి వెంకటేష్ శర్మ గురు స్వామి చేతుల మీదుగా ఈ మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించనున్నారు అలాగే ద్రోణం రాజు మల్లికార్జున శర్మ గురుస్వామి డోలక్ సుబ్బారావు శిష్యబృందం సే సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించ తలపెట్టారు కనులు పండుగ నిర్వహిం చ తలపెట్టిన అయ్యప్ప స్వాముల మహా పడిపూజ కార్యక్రమం కు అయ్యప్ప స్వాములు శివ భక్తులు ఆంజనేయస్వామి భవాని మాల ధారణ లా తోపాటు భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మున్సిపల్ చైర్మన్ కె మహేష్ (కన్నె స్వామి) కోరుతున్నారు

# 'ఇందిరాగాంధీ' సత్తుపల్లి లో ఘనంగా జయంతి



*సత్తుపల్లి నవంబర్ 19 ప్రభాత వార్త*

భారతదేశ తొలి మహిళప్రధాని మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ గరీబ్ అటావో పేరుతో దేశంలో పేదరిక నిర్మూలన దోహదపడి ఉక్కు మహిళగా పేరు పొందారని కాంగ్రెస్ ప్రముఖులు కొని ఆడారు మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్నటువంటి ఇందిరాగాంధీ విగ్రహానికి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద ల సూచన లోమేరకు ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబుమున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు కాంగ్రెస్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు తదితరుల ఆధ్వర్యంలో మంగళవారం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశంలో తొలి మహిళా ప్రధానమంత్రిగా గరీబ్ హటావో అనే నినాదంతో దేశంలో పేదరిక నిర్మూలనకే విప్లవాత్మకమైనటువంటి సంస్కరణ లు తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పదంలో నడిపిన గొప్ప రాజకీయ పరిపాలన దక్షరాలని ఆమెను కొనియాడారు ఉక్కుమహిళ భారతరత్న మహా మేధావిగా ఆమెను ఈ సందర్భంగా కొన్ని ఆడుతూ ఘనంగా ను నివాళులర్పిం చారుఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శివ వేణు కాంగ్రెస్ నాయకులు దొడ్డ శ్రీనివాసరావు పింగళి శామ్యూల్ కమల్ పాషా ఉడతనేని అప్పారావు గోలి శ్రీనివాస్ రెడ్డి దొడ్డ గోపాలరావు కౌన్సిలర్లు కంటే నాగలక్ష్మి మందుపాటి పద్మావతి జ్యోతి దూదిపాల రాంబాబు గ్రాండ్ మోలాలి పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు హాజరయ్యారు

## బొప్పాయి తోటలు పరిశీలించిన ఉద్యానవన అధికారులు



**కూసుమంచి, నవంబర్ 19 (ప్రభాతవార్త) :**
బొప్పాయి రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా ఉద్యానవన అధికారి ఎంవీ మధుసూదన్ అన్నారు. మంగళవారం కూసుమంచి మండలపరిధిలోని చేగొమ్మలో సాగు చేస్తున్న బొప్పాయి తోటలను ఆయన డివిజన్ ఉద్యానవన అధికారిణి అపర్ణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొప్పాయి రైతులు యాజమాన్య పద్ధతులు పాటించి అధిక లాభాలు పొందాలని సూచించారు. అనంతరం కిష్టాపురం పరిధిలో ఆయిల్‌పాం తోటలను పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా అధికారితో పాటు కూసుమంచి ఏడీఏ, ఎంఏవో, ఏఈవో, రైతులు వీరస్వామి, రమేష్, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీ ధరలకే ఎరువులు విక్రయించాలి
## జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య



**కూసుమంచి, నవంబర్ 19 (ప్రభాతవార్త) :**
పంట అవశేషాలు కాల్చితే రైతుకు అపార నష్టం కలిగే ప్రమాదం ఉందని జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య అన్నారు. మంగళవారం కూసుమంచి రైతువేదికలో జరిగిన రైతునేస్తం కార్యక్రమానికి కృషివిజ్ఞానకేంద్రం పాలెం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రైతులకు పలు సూచనలు చేశారు. పంట అవశేషాలు తగులబెట్టడం వల్ల కలిగే దుష్ప్రభావాలు వివరించారు. అనంతరం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలలో రైతులతో ముఖాముఖిలో పాల్గొన్నారు. అనంతరం కూసుమంచి, నేలకొండపల్లి ఏఈవోలతో పామాయిల్ సాగుపై సమీక్షించారు. కిష్టాపురంలో ఇటీవల నాటిన పామాయిల్ మొక్కలను జిల్లా ఉద్యానవన అధికారితో కలిసి సందర్శించారు. అనంతరం జక్కేపల్లిలో పంట అవశేషాలు తగులబెడుతున్న రైతులతో మాట్లాడారు. ఇలా కాల్చడం వల్ల భూమి భౌతికస్థితి కోల్పోతుందని తెలిపారు. అనంతరం జక్కేపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం పాలేరు, జుజ్జులరావుపేట, కూసుమంచి, నేలపట్ల గ్రామాలలో ఎరువుల దుకాణాలు సందర్శించారు. డీలర్లు ఎట్టిపరిస్థితిలో ఎమ్మార్పి ధరకంటే విక్రయించరాదని తెలిపారు. ఎరువుల వ్యాపారులు ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్‌కు లోబడి వ్యాపారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ సరిత, ఏవోలు వాణి, రాధ, టెక్నికల్ ఏవో అరుణ, ఉద్యానవనఅధికారిణి అపర్ణ, కూసుమంచి, నేలకొండపల్లి మండలాల వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## రైతులకు48గంటల్లో నగదు ఖాతాలో జమచేయాలి

**కూసుమంచి, నవంబర్ 19 (ప్రభాతవార్త) :**



ధాన్యం పండించిన రైతుకు, కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్మిన రైతులకు ప్రభుత్వం వెంటనే మద్దతు ధర, బోనస్ నగదు 48గంటల్లో రైతు ఖాతాలో జమ చేయాలని సీపీఎం పాలేరు డివిజన్ ఇన్‌చార్జ్ బండి రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలకేంద్రంలోని యడవల్లి పద్మారెడ్డి భవనంలో జరిగిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతు పండించిన సన్నరకం వడ్లకు మద్దతు ధరతోపాటు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రకటించిన బోనస్ డబ్బులు వెంటనే రైతు ఖాతాలో జమచేయాలని డిమాండ్ చేశారు. వడ్లు అమ్మిన డబ్బుకూడా 48గంటలలో జమ చేయడంలో అలసత్వం వీడాలని సూచించారు. గత యాసంగిలో పంటలు వేసిన రైతులు నీళ్ల లేక నష్టపోయారని, ఈ వర్షాకాలంలో అధిక వర్షాలకు పంటలు నష్టపోయారని గుర్తు చేశారు. మండలంలో ఈసారి రైతులు తీవ్రనష్టం చవిచూశారని ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి వెంటనే రైతులను ఆదుకోవాలని కోరారు. మండల ఇన్‌చార్జ్ బుగ్గవీటి సరళ మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు ఇస్తానన్న ఇందిరమ్మ ఇండ్లను అర్హులకే కేటాయించాలని, ఇందిరమ్మ కమిటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ వారే సభ్యులుగా ఉన్నారని, అలా కాకుండా అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి ఇందిరమ్మ కమిటీలు వేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మహిళలకు ప్రకటించిన రూ.2500 వెంటనే అమలు చేయాలన్నారు. శీలం గురుమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, మల్లెల సన్యాతరావు, యడవల్లి రమణారెడ్డి, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సీపీఐ సీనియర్ నాయకుడు లాలు మృతి

**కూసుమంచి, నవంబర్ 19 (ప్రభాతవార్త) :**



కూసుమంచి మండలపరిధిలోని గైగోళ్లపల్లి గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు జిల్లా లాలు అనారోగ్య కారణాలతో సోమవారం రాత్రి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో మరణించారు. విషయం తెలుసుకున్న సీపీఐ నాయకులు భాగం హేమంతరావు, మహ్మద్‌మౌలానా, పోటు ప్రసాద్ మంగళవారం లాలు పార్థీవదేహాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. అనంతరం మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ సంగాబత్తుల వెంకటరెడ్డితో లాలు ఎన్నో ఉద్యమాలలో పాల్గొని ప్రజాసమస్యలపై పోరాడారని కొనియాడారు. లాలు సేవలు పార్టీ క్యాడర్‌కు ఆదర్శం అన్నారు. ఆయన అకాల మరణం పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి, భూక్యా నరసింహా, జిల్లా సమితి సభ్యులు గుండెపంగు మల్లేష్, సీపీఐ నేలకొండపల్లి మండల నాయకులు పాల్తియా శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మట్టె గురవయ్య, జిల్లా లింగయ్య, తేలు పిచ్చయ్య, జిల్లా శంకర్, కత్తోజు పాండురంగాచారి, సంగాబత్తుల ఉపేందర్‌రెడ్డి, జిల్లా సైదులు, జిల్ల భిక్షం, జిల్ల గురవయ్య, జిల్ల వెంకన్న, జిల్ల ఉపేందర్, జిల్ల హుస్సేన్, జిల్ల గోపి తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## పంటల సాగులో రైతులు ఆధునిక మెళుకువలు పాటించాలి





**నేలకొండపల్లి, నవంబర్ 19 (ప్రభాతవార్త):**
పంటల సాగులో రైతులు ఆధునిక మెళుకువలు పాటించి అధిక దిగుబడులను సాధించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా నేలకొండపల్లి లోని రైతువేదికలో ఉన్న వ్యవసాయ అధికారులు, రైతులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముచ్చటించారు. పంటల సాగు, ధాన్యం, పత్తి కొనుగోళ్ళు వంటి అంశాల పై ఆయన రైతులతో చర్చించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కొనుగోలు కేంద్రాలు, సిసిఐ సెంటర్ల వద్ద ఉన్న రైతులు, అధికారులను ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంట అవశేషాలను కాల్చడం వలన జరిగే అనర్ధాలను ఆయన రైతులకు వివరించారు. పంటల మార్పిడి వంటి మెళుకువలతో రైతులు సాగును లాభసాటిగా చేసుకోవాలని ఆయన చెప్పారు. మార్కెట్‌కు అనుగుణంగా డిమాండ్‌ను గమనించి పంటల సాగు చేయాలని, ఆయిల్‌ఫామ్ వంటి వాటికి ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందిస్తుందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ వెన్నపూసల సీతారాములుతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పత్తి, ధాన్యం కొనుగోళ్ళలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ అధికారి ఎం.రాధ, ఏఈవోలు దుర్గాభవాని, అరవింద్, నిఖిల, శశిరేఖ, నవీన్, ఈశ్వరి, వివిధ గ్రామాలకు చెందిన రైతులు ఆరెకట్ల గురవయ్య, గుజ్జేటి వెంకట కృష్ణప్రసాదు, మంకెన రామకృష్ణ, మంకెన వెంకటేశ్వరరావు, దండా నర్సింహారావు, లెనిన్, వెంకన్న పాల్గొన్నారు.

## శ్రీనివాసులుకు ఘనంగా సన్మానం

**నేలకొండపల్లి, (ప్రభాతవార్త):**



ఎన్‌టిఆర్ కృష్ణా జిల్లా పెనుగంచిప్రోలు గ్రామంలోని శ్రీలక్ష్మితిరుపతమ్మతల్లి దేవాలయం ఛైర్మన్ జంగాల శ్రీనివాసులును మంగళ వారం సామాజిక న్యాయ వేదిక ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మొగరావు రోశయ్య, ప్రతినిధి ఆమడగాని నాగరాజు కల్లి శాలువా కప్పి ఘనంగా ఘన్మానించారు. ఈ సందర్భంగా జంగాల శ్రీనివాసులు మాట్లాడుతూ వెనుకబడిన కులాల వారు అన్ని రంగాలలో ముందుండాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిలో ప్రమాద భరితంగా ఉన్న గుంత పూడ్చివేత

**కామేపల్లి,నవంబర్ 19, (ప్రభాతవార్త):**
ముచ్చర్ల, ఏన్కూరు ఆర్అండ్‌బి ప్రధాన రహదారిలో మద్దులపల్లి రైతు వేదిక సమీపంలో ప్రమాద భరితంగా ఉన్న గుంతను మంగళవారం పూడ్చి వేశారు. బీజేపీ జిల్లాస్థ కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్, సూర్యతండా మాజీ ఎంపీటీసీ గుగులోతు లచ్చిరాం తన కారులో రాళ్ళను తీసుకొచ్చి గుంతను పూడ్చి వేశారు. మెకాళ్ళ లోతు నడిరోడ్డు మీద గుంతను స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారు పూడ్చి వేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఆర్ అండ్ బి శాఖ మంత్రి, సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు సత్వరమే స్పందించి అట్టి రహదారికి యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేయాలని, తద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజలు, ప్రయాణీకుల నిండు ప్రాణాలను కాపాడాలని వారు కోరారు. లేని యెడల

# షార్ట్ సర్క్యూట్‌తో పూరిగుడిసె దగ్ధం

**కూసుమంచి, నవంబర్ 19 (ప్రభాతవార్త) :**
కూసుమంచి మండలపరిధిలోని రాజుపేటబజార్ గ్రామానికి చెందిన రెడ్డిబోయిన కృష్ణ, లింగమ్మలకు చెందిన పూరిగుడిసె ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంగళవారం దగ్ధమైంది. స్థానికులు కథనం మేరకు వివరాలు..రెడ్డిబోయిన కృష్ణ మంగళవారం తనకున్న వ్యవసాయ భూమిలో పనుల నిమిత్తం భార్య,భర్తలు ఉదయం వెళ్లారని, సాయంత్రం సమయంలో ఇంట్లో ఒక్కసారిగా మంటలు రాజుకోవడంతో ఇళ్లు పూర్తిగా కాలిపోయిందని తెలిపారు. దీంతో



ఇంట్లోని వస్తువులు, నగదు, ధాన్యం మొత్తం కాలిపోయినట్లు తెలిపారు. వెంటనే గ్రామస్తులు మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా అదుపులోకి రాలేదు. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వగా స్పందించిన అధికారులు వెంటనే ఫైర్ ఇంజిన్ సహాయంతో మంటలు అదుపులోకి తెచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న కూసుమంచి ఎస్సై శ్రీధర్‌చారి తన సిబ్బందితో పంచనామా నిర్వహించి నష్టం అంచనా వేసినట్లు తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వంనుంచి రావాల్సిన సాయం అందేలా నివేదిక సమర్పించనున్నట్లు ఆయన తెలిపారు. కట్టుబట్టలతో మిగిలిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని రోదించిన కృష్ణ దంపతుల ఆర్తనాదాలతో గ్రామంలో ప్రజలంతా కన్నీటిపర్యంతమయ్యారు.

# జనాభా దామాషా ప్రకారం బీసీలకు అవకాశాలు కల్పించే దిశగా చర్యలు

**బిసి యాక్ట్ దిశగా ప్రతిపాదనలు**

**ఈ నెలాఖరులోగా బహిరంగ విచారణ పూర్తి**

**త్వరలో ప్రభుత్వానికి నివేదిక**

**రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్**

**ఖమ్మం బ్యూరో నవంబర్ 19, ప్రభాతవార్త**

జనాభా దామాషా ప్రకారం బిసి లకు అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగానే ముందస్తుగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను చేపట్టిందని, బీసీ యాక్ట్ దిశగా ప్రతిపాదనలు వస్తున్నాయని, ఈ నెల ఆఖరిలోగా బహిరంగ విచారణ పూర్తిచేసి త్వరలో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నట్లు రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు. మంగళవారం బీసీ కమిషన్ చైర్మన్, బీసీ కమీషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు, ఉమ్మడి జిల్లాల కలెక్టర్ లు ముజమ్మిల్ ఖాన్, జితేశ్ వి. పాటిల్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఖమ్మం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో సామాజికంగా, విద్యాపరంగా వెనకబడిన తరగతుల స్థితిగతులపై బహిరంగ విచారణ కార్యక్రమం నిర్వహించిన అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసి కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ మాట్లాడుతూ, ఖమ్మంలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయం దర్శనం చేసుకున్న తర్వాత స్వామి ఆశీస్సులతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కులాల స్థితిగతులను తెలుసుకునేందుకు బహిరంగ విచారణ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ఇందిరా గాంధీ జయంతి నాడు ఖమ్మం జిల్లాలోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆమె ఆశయాల సాధనకు కృషి చేయడం సంతోషంగా ఉందని అన్నారు. పేదల అభ్యున్నతి కోసం ఇందిరా గాంధీ హయాంలో బ్యాంకుల జాతీయకరణ వంటి విప్లవాత్మకమైన చర్యలు తీసుకున్నారని, ఈ కారణంగా చిన్న వ్యాపారులు, రైతులు, అన్ని వర్గాల ప్రజలకు బ్యాంకులు దగ్గరయ్యాయని అన్నారు. బృహత్తరమైన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని, సమగ్రంగా అన్ని కులాల వారు ఎంతమంది, ఏ స్థితిగతులలో ఉన్నారో తెలుసుకుంటుందని అన్నారు. వివిధ సంఘాల నుంచి నేరుగా వారి అభిప్రాయాలను తెలుసుకున్నామని అన్నారు. బీసీ లలో పెద్ద కులాల వారే అన్ని అవకాశాలు పొందుతున్నారు అనే అభిప్రాయం కొంతమంది వ్యక్తం చేశారని తెలిపారు. సమాజంలో జనాభా దామాషా ప్రకారం హక్కులు సాధించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. మన వర్గం నుంచి ఎవరు చట్టసభల్లో ప్రాతినిధ్యం లేరనే బాగా ఆవేదన చిన్న కులాల వారికి ఉందని, సమగ్ర సర్వే తర్వాత బీసి ఏ,బీ,సి,డీ వర్గీకరణ



చేసిన తర్వాతే ఎన్నికలకు పోవాలని కొంతమంది సూచించారని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 75 లక్షల 75 వేల పైగా ఇండ్ల సర్వే 65 శాతం సర్వే జరిగిందని అన్నారు. ఖమ్మం జిల్లాలో 3 లక్షల 18 వేల 624 (56.2 ) , కొత్తగూడెం జిల్లాలో 2 లక్షల 25 వేల 488 (67.02 ) సర్వే పూర్తయిందని తెలిపారు. ప్రజల అభిప్రాయాలను క్రోడీకరిస్తూ తాము కూడా 9 డిసెంబర్ నాడు హైకోర్టులో నివేదిక సమర్పిస్తామని అన్నారు. ప్రభుత్వం కోట్లు ఖర్చు చేసి సర్వే చేపడుతుందని, వెనుకబడిన వర్గాల ప్రజలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా పైకి తీసుకుని వచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సర్వేకు అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలని, అనవసర అపోహాలు సృష్టించవద్దని బీసీ కమీషన్ చైర్మన్ కోరారు. ఈ.డబ్ల్యూ.ఎస్ కారణంగా బీసీలకు అన్యాయం జరుగుతుందని సర్వత్రా అభిప్రాయం వ్యక్తం చేశారని దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. సమీకృత మాంస అభివృద్ధి కేంద్రంకు 5 ఎకరాల స్థలం కేటాయించి నప్పటికీ పురోగతి లేదని తెలిపారని, దీనిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. బీసీ కులాల పరిరక్షణకు బిసి అట్రాసిటీ చట్టం తీసుకురావాలని, కుల వివక్షతో గ్రామ బహిష్కరణ చేయడం తమ దృష్టికి తీసుకుని వచ్చారని అన్నారు. ఇటువంటి సంఘటనపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. మైనారిటీ కార్పొరేషన్ కంపెనీ యాక్ట్ క్రింద, మిగిలిన కార్పొరేషన్ లు సొసైటీ యాక్ట్ కింద రిజిస్టర్ అయ్యాయని, ఈ వివక్ష తొలగించాలని తమ దృష్టికి తీసుకుని వచ్చారని కమిషన్ చైర్మన్ తెలిపారు. గిరిజన ప్రాంతాలలో గిరిజనేతరులకు ఉన్న ఇబ్బందులు తెలిపారని, ఒక విద్యార్థి నీట్ పరీక్ష కాకుండా రాష్ట్రం ప్రత్యేకంగా ఎంట్రన్స్ నిర్వహించాలని తెలిపారని, పిల్లలకు హై స్కూల్ నుంచే కెరియర్ కౌన్సిలింగ్ నిర్వహించాలని కోరారని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉర్దూ మీడియం జూనియర్ కళాశాల లేదని తెలిపారని, రాష్ట్రంలో 900 ఉర్దూ టీచర్ పోస్టులు ఖాళీ ఉన్నాయని, వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. బీసీ కమిషన్ ఎవరి ఒత్తిడులకు గురి కాకుండా ఉన్నది ఉన్నట్లు నివేదిక రూపొందించి సమర్పిస్తామని అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో అభిప్రాయాలు తెలియజేసిన వారు క్షేత్రస్థాయిలో జరిగే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొని ఎన్యుమరేటర్లకు వివరాలు తెలియజేయాలని చైర్మన్ సూచించారు. జనాభాలో ఆయా వర్గాల జనాభా శాతం నిర్ధారించే బాధ్యత వారి పైనే ఉంటుందని, ఇంటింటి సర్వే లో ప్రజలు పాల్గొని వారి వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, ఈ విషయాన్ని ఏ కుల సంఘం విస్మరించరాదని అన్నారు. బీసీ కమిషన్ ఆహ్వానం మేరకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న 2 జిల్లాల కలెక్టర్లకు కమిషన్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల గోడు కలెక్టర్లు నేరుగా తెలుసుకోవడం మంచిదని, సమాజంలో ఉన్న అనేక కులాల గురించి మనకు తెలియదని, ఇటువంటి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో తెలుసుకోవచ్చని అన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, బీసీ కమిషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో బహిరంగ విచారణ చేపట్టిందని, సుమారు 79 దరఖాస్తులు వచ్చాయని, ఖమ్మం జిల్లాలో 26 లక్షల జనాభా అంచనా ఉంటే ఇప్పటివరకు సర్వే 60 శాతం పూర్తయిందని, ముందస్తు ఉన్న లెక్కల ప్రకారం బీసీ జనాభా 35 నుంచి 40 శాతం ఉందనే అభిప్రాయం తెలిపామని అన్నారు. కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ రెండు జిల్లాల నుంచి అన్ని కులాల పెద్దలు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు సైతం వచ్చి వారి అభిప్రాయాలు తెలియజేశారని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మూడు లక్షల 36వేల ఇండ్లకు కాను ఇప్పటివరకు 70 శాతం మేర సర్వే పూర్తయిందని, సకాలంలో మిగిలిన సర్వే సైతం పూర్తి అవుతుందని అన్నారు. అంతకుముందు ఉదయం నుండి నిర్వహించిన బహిరంగ విచారణ కార్యక్రమంలో భాగంగా సంచార జాతులు, ముదిరాజు, పూసల, మేదర, గంగ పుత్ర, బెస్త, బీసి హక్కుల సాధన కమిటీ, విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ, గౌడ, వాల్మీకి బోయ, వడ్డెర, వీర భద్రుల, రజక, కుమ్మర, దూదేకుల, కూర్మ, మున్నూరు కాపు, ముస్లిం మైనారిటీ, మేదర సంఘం ప్రతినిధులు, వివిధ ఇతర సంఘాల ప్రతినిధులు 79 మంది తమ అభిప్రాయాలు తెలిపారు. ఈ సమావేశంలో బిసి కమీషన్ ప్రత్యేక అధికారి సతీష్, ఖమ్మం బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, కొత్తగూడెం బిసి అభివృద్ధి అధికారిణి ఇ. ఇందిర, అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రామయ్య సేవలో భద్రాచలం కోర్టు నూతన న్యాయమూర్తి

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని మంగళవారం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తిగా శివనాయక్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు.



అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదం, కళ్యాణ అక్షతలు వితరణ చేశారు.



## అర్బన్ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్ఓ

**ఖమ్మం నవంబర్ 19, ప్రభాతవార్త:**



స్థానిక వెంకటేశ్వర నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ ను సందర్శించి ఫార్మసీ, ల్యాబ్ ను తనిఖీ చేసి రోగులకు సరైన రీతిలో వైద్యం అందించాలని చెప్పారు. అనంతరం ప్రపంచ యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ కార్యక్రమంలో భాగంగా యాంటి బయోటెక్స్ ఎక్కువగా వాడొద్దు అనే దానిపై స్థానిక పెషెంట్స్ తో ప్రతిజ్ఞ చేయించారు. వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రులను రిజిస్ట్రేషన్ లేకుండా ఎవ్వరు నడపటం ఆలోపతిక్ చట్ట ప్రకారం విరుద్ధమని ఆటివారిపై చర్యలు తీసుకొంటామని, ఇప్పటికే ముగ్గురు అధికారులు ఇన్స్పెక్షన్లు చేయటానికి నియమించామని చెప్పారు. నిబంధనలు పాటించాలని, రోగులు ఆర్థికంగా నష్టపోకుండా చికిత్సలు అందించాలని కోరారు. నిరంతరం నిఘా పెడుతున్నామని నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వైద్యధికారులకు,సిబ్బంది కి నిరంతర టీకా కార్యక్రమం పై శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తూ వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా పిల్లలకు, గర్భిణీలకు అందిస్తూ, అట్టి సేవలను రోజు వారీగా ఈ విన్, ఏ విన్ యాప్ నందు అప్డేట్ చేయాలని చెప్పారు. ఇట్టి విషయాలను మీకు శిక్షణ ద్వారా డబ్ల్యూహెచ్ఓ టీమ్ సభ్యుల అనుమానాలను నివృత్తి చేస్తారని, శ్రద్ధతో విని నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజషన్ అధికారి డాక్టర్ చందునాయక్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామారవు మహబూబాబాద్ జిల్లా ఇమ్యూనైజషన్ అధికారి డాక్టర్ లక్ష్మినారాయణ మరియు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టరేట్ ముందు ఆల్‌పెన్షనర్స్ నిరసన**

**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :**




రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్‌ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు చల్లగుళ్ళ నాగేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోశాధికారి బంధు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్లకార్డులు చేబుని ప్లెక్సీ ప్రదర్శిస్తూ నినదిస్తూ నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పరిటాల సుబ్బారావు, పంపన సత్యనారాయణ, దీకొండ వెంకటేశ్వర్లు, పురుషోత్తం, రామరాజు, బాలాజీ రాజు, అనంత స్వామి, శివప్రసాద్, బి.జె.ఎల్.పి.దాస్, ఐలయ్య, సుబ్బయ్య, కే.ఎస్.ఎల్.వి.ప్రసాద్. డి కృష్ణమూర్తి. రాజబాబు ,రమణారావు, మహాలక్ష్మి, శ్రీమన్నారాయణ తదితరులు నాయకత్వం వహించగా ... అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ అధికారిని రమాదేవికు జిల్లా ప్రతినిధి వర్గం జిల్లా అధ్యక్షుడు చల్లగుండ్ల నాగేశ్వరరావు, కోశాధికారి బందు వెంకటేశ్వరరావు, భద్రాచలం డివిజన్ నాయకులు కేఎస్ఎల్వీ ప్రసాద్. డి కృష్ణమూర్తి, బదరీనాథ్. కేఏ జై రావు, ఐ వి సత్యనారాయణ, చింతా రాధాకృష్ణ టి నాగేశ్వరరావు తదితరులు కలిసి మెమోరాండం సమర్పించి తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకు పంపించాలని విజ్ఞప్తి చేశారు.

# వ్యవసాయ వ్యర్థాలను కాల్చకూడదు

టేకులపల్లి, ప్రభాతవార్త:

వ్యవసాయ వ్యర్థాలను కాల్చకూడదని ఇల్లందు వ్యవసాయ సంచాలకులు లాల్ చంద్ రైతులకు సూచించారు. ప్రతి మంగళ వారం జరిగే రైతు నేస్తం అనే కార్యక్రమం టేకులపల్లి మండలం ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ రైతు వేదికలో కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.....ప్రస్తుతం వరి, పత్తి కోత దశలో ఉంది కాబట్టి చాలామంది రైతులు వరి కొయ్య కాలును, పత్తి కట్టే ,ముళ్ళు గాని కాల్చుతూ రెండవ పంటకు వెళుతుంటారని, ఆ విధంగా కాల్చడం ద్వారా చాలా అనర్థాలు కలుగుతాయని అన్నారు. వరి కొయ్య కాలును వ్యవసాయ వ్యర్థాలను కాల్చడం ద్వారా వాతావరణం లో కాలుష్యం పెరుగుతుందని సూచించారు. కాలుష్యం పెరగడానికి కారణమైన కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డయాక్సైడ్, నైట్రస్ ఆక్సైడ్ వంటి విషవాయువులు వెలువడి మానవాళికి వివిధ రకాల శ్వాస కోస వ్యాధులు అయినా క్యాన్సర్ వంటి రోగాలతో పాటు ఆమ్లా వర్షాలు కురవడం వంటి పరిణామాలు జరిగి పంట నాశనం అవడం చీడపీడలు ఎక్కువ అవడం జరుగుతుందని అన్నారు. భూములలో సేంద్రియ కర్బనం భూమిలో ఉన్నటువంటి కోటానుకోట్ల సూక్ష్మజీవులు కాలిపోతుందనీ, తద్వారా భూమిలో వేసే ఎరువు మొక్కలకు సమీపాలలో అందరం లేదు తద్వారా వివిధ తెగుళ్లను చీడపీడలకు అనుకూలంగా మారుతుందన్నారు. భూమి యొక్క భౌతిక స్వరూపం రసాయనిక స్వరూపం మారుతుందని, నీటిని నిల్వ ఉంచుకునే సామర్థ్యం తగ్గిపోతూ తద్వారా పంటలు తొందరగా బెట్ట పరిస్థితికి రావడం, పంటలు ఎదగక దిగుబడి తగ్గిపోవడం జరుగుతుందని అన్నారు. రైతులు ఆలోచించి వారి వ్యవసాయ వ్యర్థాలను భూమిలో కలియబెట్టడం ద్వారా వివిధ రకాల పోషకాలు అందుబాటులో వస్తుందని, అదేవిధంగా వ్యవసాయ వ్యర్థాల ద్వారా పోషకాలు అందుతాయని, తద్వారా సారవంతం పెరుగుతుందని అన్నారు. వ్యవసాయ వ్యర్థాలను భూమిలో కలియబెట్టడానికి మల్టీ క్రాఫ్ట్ రోటరీ రీడర్ ద్వారా భూమిలో కలియబెట్టవచ్చునని వ్యవసాయ వ్యర్థాలను వేస్ట్ డీకంపోజర్ అనే పదార్థమును వాడి ఎరువు తయారుచేసుకోవచ్చు అని అన్నారు. కంపోస్టింగ్ బిట్స్ గాని తయారుచేసి ఎరువు తయారయ్యాక భూమిలో కలపడానికి ప్రయత్నం చేయాలని, తెలివైన రైతు ఎప్పుడు కూడా నేలతల్లి ఆరోగ్యం గురించి ఆలోచిస్తారనీ, వ్యవసాయ వ్యర్థాలను కాల్చి అనారోగ్యానికి గురి చేయకూడదు సూచించారు. ఈ వ్యర్థాలను భూమిలో కలియబెట్టిన తర్వాత ఎకరానికి మూడు బస్తాలు సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ అనే ఎరువును వాడితే తొందరగా కుళ్ళి భూమి సారవంతం పెరుగుతుందని, ఆ తరువాత మాత్రమే రెండవ పంటకు పోవాలని అన్నారు. పూర్తి వివరాలకు వ్యవసాయ విస్తరణ అధికారులను, మండల వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు. ప్రతి మంగళ వారం జరిగే రైతు నేస్తం అనే కార్యక్రమం టేకులపల్లి మండలం ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ రైతు వేదికలో, ఇల్లందు మండలం సుదిమళ్ళ రైతు వేదికలో జరుగుతుందనీ ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అన్నపూర్ణ, ఏఈఓ లు పాల్గొన్నారు

# వ్యవసాయ పంటల కనీసం మద్దతు ధరకు గ్యారెంటీ చట్టం అమలు చేయాలి

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నేత ఆవునూరి మధు

టేకులపల్లి, ప్రభాతవార్త:

రాత్రింబవళ్లు కష్టపడి రెక్కలు ముక్కలు చేసుకుని యావత్ ప్రపంచానికి అన్నం పెట్టే రైతుల వ్యవసాయ పంటల కనీస వేతన చట్టంకు గ్యారెంటీ చట్టం అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునరి మధు పిలుపునిచ్చారు. మంగళవారం టేకులపల్లి జోగా పోతయ్య నగర్లో నాలుగు మండలాల టేకులపల్లి, కొత్తగూడెం, పాల్వంచ, జూలూరుపాడు, స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు మండల కార్యదర్శి కామ్రేడ్ కల్తీ వెంకటేశ్వర్లు, జూలూరుపాడు మండల కార్యదర్శి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవునురి మధు మాట్లాడుతూ....... 2024 25 బడ్జెట్ లో ప్రకటించిన జాతీయ సహకార విధానం కార్పొరేట్లు వ్యాపారస్తులు పంటలు కోతకు రాకముందే ముందస్తు వ్యాపార లావాదేవీలతో పంటలను తమ స్వాధీనంలో ఉంచుకునే వీలును కల్పిస్తుందన్నారు.సహకార రంగంలోని రుణాలను కార్పొరేట్లకు మళ్ళించడానికి తోడ్పడుతుందాని,ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రిసర్చ్(ఐసిఎఆర్)పలు మల్టీ నేషనల్ కార్పొరేట్ల తో వ్యవసాయ పరిశోధనల కోసం అనేక ఒప్పందాలను కుదురుచుకుందన్నారు.ప్రభుత్వ రంగంలో ఎఫ్ సి ఐ సెంట్రల్ వేర్హౌస్ కార్పొరేషన్ మార్కెట్ యార్డులను ఆదాని,అంబానీ వంటి కార్పొరేట్ కంపెనీలకు అద్దెకిస్తున్నారు.అనేక త్యాగాలు రక్తంతో పోరాడి సాధించుకున్న రైతాంగ చట్టాలను కేంద్ర పాలకులు దొంగలు తొక్కుతున్నారని అన్నారు. ఈరోజు రాత్రింబవళ్లు కష్టపడి రెక్కలు ముక్కలు చేసుకొని యావత్ ప్రపంచానికి అన్నం పెడుతున్న రైతు గిట్టుబాటు ధర లేక ఉరిపోసుకునే పరిస్థితి ఉందని వారన్నారు.ప్రపంచీకరణ పేరుతో మార్కెట్లో ఆదాని,అంబానీ లాంటివాళ్ళు వారి వస్తువులకు ధర నిర్ణయించుకున్నట్టుగా మరి వ్యవసాయంలో రైతులు ఎందుకు గిట్టుబాటు ధర కల్పించుకోకూడదో ఆ హక్కు ఎందుకు ఉండకూడదో ఈ పాలకులు చెప్పాలని ఆయన ప్రశ్నించారు.2020 నుండి రైతు వ్యతిరేక కేంద్రం మూడు చట్టాలను రద్దు చేయాలని కోరుతూ వేలాది ట్రాక్టర్లతో ఢిల్లీలో రైతులు ప్రదర్శన నిర్వహిస్తూ ఎంఎస్పి గ్యారెంటీ అమలు చేయాలని కోరుతూ అనేక ఉద్యమాలు చేస్తూ వేలాదిమంది అమరత్వం పొందారని వారు గుర్తు చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించడం కోసం ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని ఆ క్రమంలో ఈనెల 26న జిల్లా కేంద్రాలలో జరిగే కలెక్టరేట్ ధర్నాలలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు,ఇల్లెందు డివిజన్ కార్యదర్శి తుపాకులు నాగేశ్వరావు, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సారంగపాణి,ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాదు,ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా నాయకులు ఎట్టి నరసింహారావు,గుగులోతు రామచంద్రు,ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి మోతుక్కురి మల్లికార్జునరావు,మంకెన వెంకటేశ్వరావు,వల్లోజు రమేష్,పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు సోమ వినోద,భవన నిర్మాణం సంఘు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, రాజేష్, మల్లేష్, బానోత్ వెంకట్రావు,దేగేటి లాలు,రవి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ 107వ జయంతి వేడుకలు



సారపాక, ప్రభాతవార్త :

మాజీ ప్రధానమంత్రి ఉక్కు మహిళ మన దేశానికి ఏకైక మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ అని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉద్ఘాటించారు. ఇందిరాగాంధీ 107వ జన్మదినం సందర్భంగా తాళ్ల గొమ్మూరు గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బి.బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, తాళ్ల గొమ్మురు గ్రామ కమిటీ అధ్యక్షుడు బెల్లంకొండ వాసుదేవరావు, గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు పాటి నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి లేడా సాంబశివరావు, సహాయ కార్యదర్శి తేజావత్ రాము, ప్రచార కార్యదర్శి కంది నరేష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కేసనపల్లి బేబీ, ఉపాధ్యక్షురాలు తేజావత్ అరుణ, యూత్ కాంగ్రెస్ నాయకులు బెల్లంకొండ భాస్కరరావు, ప్రభాకర్ రావు, కంటే రమేష్, బానోత్ శంకర్, చీమల వలస లక్ష్మణరావు,గిరిజ, సుధా తదితరులు అందరూ పాల్గొని ఇందిరమ్మ జయంతి ఉత్సవ వేడుకలు జరుపుకున్నారు.

# బిజెపి నూతన బూత్ కమిటీలను ఏర్పాటు చేయాలి

అశ్వాపురం, నవంబర్ 19, ప్రభాతవార్త.

భారతీయ జనతా పార్టీ ల సభ్యత్వ నమోదు ప్రక్రియకు వర్క్ షాప్ మంగళవారం మొండికుంటలో నిర్వహించా రు. ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోగే చందర్ రావు హాజరై మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సాధారణ సభ్యత్వాలను ప్రతి పోలింగ్ బూతులలో నమోదు చేసి నూతన బూత్ కమిటీలను వేయాలని సూచించారు. మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర జిల్లా పార్టీ ఆదేశానుసారం సాధారణ సభ్యత్వాలు మరియు క్రియాశీలక సభ్యత్వాలను ప్రతి కార్యకర్త నాయకులు అందరి ని కలుపుకొని మండలానికి ఇచ్చిన టార్గెట్ ను త్వరితగతిన పూర్తి చేసి మండలంలో పార్టీ పటిష్టం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు తాటిపాముల ఐలయ్య, మండల అధ్యక్షులు కల్లూరి రామారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు సురకంటి లింగారెడ్డి, మండల కార్యదర్శి కోలా భాస్కర్ ఉపాధ్యక్షులు బండ్ల నాగేశ్వరరావు కిసాన్ మోర్చా య్ మండల అధ్యక్షులు కొల్లులింగారెడ్డి, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సోమకృష్ణకుమారి రామచంద్రపురం బూతుఅధ్యక్షులు పగడాల కృష్ణారెడ్డి ఆశా శ్రీనివాసరావు ఎంపల్ల సిద్ధారెడ్డి ఎస్.కె సోను తోలే నాగేంద్రబాబు బట్ట నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి



పాల్వంచ టౌన్, నవంబర్ 19 - ప్రభాతవార్త:

పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు ఆధ్వర్యంలో పాల్వంచ దమ్మపేట సెంటర్లో ఏర్పాటు చేసిన ఇందిరాగాంధీ విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, తెలంగాణ అటవీశాఖ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ఆవిష్కరించారు. పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో తొలగించిన ఇందిరాగాంధీ విగ్రహాన్ని పునర్నించిన ఈ రోజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన పట్టణ



కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావును అభినందించారు. అనంతరం డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దేవీప్రసన్న , కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, కోనేరు చిన్ని, మోతుక్కూరి ధర్మారావు, జేబీ శౌరి, ఏనుగుల అర్జున్‌రావు, ఎడవల్లి కృష్ణ, మహ్మద్ ఖాన్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు, రవికుమార్, పసుపులేటి వీరబాబు, చింతలపూడి రాజశేఖర్, ఆంతోటి పాల్ పాల్గొన్నారు.

# కులగణన సర్వే పకడ్బంధీగా నిర్వహించాలి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సమగ్ర సర్వేను సర్వే అధికారులు పకడ్బంధీగా నిర్వహించాలని ఎంపీడీవో జమలారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సారపాకలో కులగణన సర్వేను ఆయన పరిశీలించారు. ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి యజమానులు, కుటుంబసభ్యుల వివరాలను సమగ్రంగా నమోదు చేసుకోవాలని, ఇచ్చిన ఫార్మాట్లో అన్ని అంశాలకు సంబంధించి వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. అలాగే ఎన్యుమరేటర్లకు అప్పగించిన లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని, సర్వేలో సేకరించిన వివరాలు ఆన్లైన్లో తప్పులు లేకుండా సమగ్ర సమాచారం నమోదయ్యేలా చూడాలన్నారు. ఆయన వెంట పంచాయతీ ఈవో కంది మహేష్, పంచాయతీ సిబ్బంది పాషా, ఎన్యుమరేటర్ సుజాత పాల్గొన్నారు.

# ఘనంగా మరుగుదొడ్ల దినోత్సవాలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

అంతర్జాతీయ మరుగుదొడ్ల దినోత్సవ ఉత్సవాలను ఐడీవోసీ నందు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఐడీవోసీ విద్యాచందన ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బూర్గంపహాడ్ మండలంలో నూతనంగా మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి సిద్దంగా వున్న లబ్ధిదారులకు అదనపు కలెక్టర్ విద్యాచందన మంజూరు ఉత్తర్వులు అందించారు. మండలంలోని వేపలగడ్డ గ్రామపంచాయతీ బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా ప్రకటించడానికి మరియు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడంలో విశేష కృషి చేసి ఉత్తమ మల్టీపర్పస్ వర్కర్‌గా ఎంపికైన తాటి రామారావును అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణుగోపాల్ ,డివిజనల్ పంచాయతీ అధికారి సుదీర్ కుమార్ మెమోంటో, శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, ఎస్‌బీఎం జిల్లా కో.ఆర్డినేటర్ రేవతి, ఖాదర్, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ విజయలక్ష్మి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.